# మేడారంలో ఎస్పీ శబరీష్ మొక్కులు



2లో..

వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 7, డిసెంబర్ 2024 16 పేజీలు

# టెక్స్ టైల్ పార్కుకు 2016 లో శంకుస్థాపన...



2 లో..

ఇప్పటికైనా సాఫీగా సాగాలని వరంగల్ జిల్లా ప్రజలు ఆకాంక్ష..

నేడు మంత్రి శ్రీధర్ బాబు 863 మంది రైతులకు డ్రా పద్ధతిలో ప్లాట్ నంబర్ లు...

1,357 ఎకరాలు సేకరించిన ప్రభుత్వం ఎకరానికి 100 గజాల ఇంటి స్థలం.. రైతుకు డబుల్ బెడ్ రూం.. ఇంటికి ఉద్యోగం..

ప్రభుత్వాలు మారినా ముందుకు నడవని టెక్స్ టైల్ పార్కు...

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త: వరంగల్ జిల్లా సంగెం, శాయంపేట మండలాల మధ్యలో ఉన్న చింతలపల్లివద్ద గత రాష్ట్ర ప్రభుత్వం కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు ఆ చుట్టుపక్కల శివారు భూములలో 2016లోనే విడతల వారీగా మొత్తంగా 1,357 ఎకరాలు సేకరించింది. దీంతో దాదాపు 863 మంది భూములను కోల్పోగా.. భూ సేకరణసమయంలో పరిహారం విషయంలో అక్కడి రైతులు గొడవ చేశారు. అప్పటి మార్కెట్ రేటు ప్రకారం ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. కానీ అప్పటి ప్రభుత్వం ఎకరానికి రూ.10 లక్షల చొప్పున మాత్రమే పరిహారం చెల్లించి, రైతులు సాగు చేసుకుంటున్న భూములను మెగా టెక్స్ టైల్ పార్కు కోసం సేకరించింది. కాగా సాగు చేసుకుంటున్న భూములతోపాటు ఉపాధి కోల్పోతుండటంతో అప్పటి ప్రభుత్వానికి భూములు ఇచ్చిన రైతులకు ఇంటికో ఉద్యోగంతో పాటు టెక్స్ టైల్ పార్క్‌ఏరియాలోనే ఒక్కో ఎకరానికి 100 గజాల చొప్పున ప్లాట్ ఇస్తామని చెప్పింది.



# నిర్లక్ష్యపు నీడలో మినీ మేడారం!

తాడ్వాయి, ప్రభాతవార్త:
కోట్లాది మంది భక్తులు కోరిన కోర్కెలు తీర్చే సమ్మక్క, సారలమ్మ మినీ జాతర నిర్వహణపై నిర్లక్ష్యం కొట్టుమిట్టాడుతుంది. భక్తుల రాక రోజురోజుకు పెరుగుతుంది. ఆదివారం అయితే ఇసుక వేస్తే రాలని విధంగా భక్తులు కిటకిటలాడుతున్నారు. గద్దెల ప్రాంతం అయితే భక్తులు కాలు మెదపని విధంగా ఉంటుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి మాఘశుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని దేవతల చిన్న పండుగను పూజారులు నిర్వహిస్తారని తెలియగానే భక్తుల కోలాహలం పెరిగింది. దూర ప్రాంతాల నుండి వాహనాల వస్తున్న భక్తులు విడిది గృహాల్లో ఉండి మరుసటి రోజున వెళ్తున్నారు. ఇప్పటి నుండి భక్తుల తాకిడి పెరుగుతుంది. రాత్రి పగలు, అనేది లేకండా భక్తులు సందర్శించుకొని మేకలు,కోళ్ల సమర్పించి మొక్కుబడులు రూపంలో చీరెసారెలు సమర్పిస్తున్నారు.

2 లో..

జాతర నిర్వహణపై సమీక్షా సమావేశాలేవి

అధికారగణం అసలు పట్టించుకుంటేనే కదా

ప్రభుత్వం నుండి ఉలుకు పలుకు లేదని విమర్శలు

మినీ జాతర నిర్వహణకు ఇంక జనవరి మాత్రమే మిగిలింది

# డబ్బులు పాయే.. ఉద్యోగం రాదాయే

మోసపోయేవారు ఉన్నంతకాలం మోసం చేసేవారు ఉంటారు

ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో బడా మోసం

4కోట్లకు పైగా దండుకున్న నాయకుడు

మోసపోయిన వారిలో ప్రముఖులు ఉండడం గమనార్హం



2లో..

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



తెలంగాణ విద్యాకమిషన్ సభ్యులు విశ్వేశ్వర్

16లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : విద్యార్థులు ఉన్నతశిఖరాలను అధిరోహించాలని తెలంగాణ విద్యాకమిషన్ సభ్యులు విశ్వేశ్వర్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని వివిధ పాఠశాలలను, భవిత, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. అనంతరం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి తెలంగాణ..

# టెక్స్ టైల్ పార్కు కు 2016 లో శంకుస్థాపన...

మొదటిపేజీ తరువాయి

అంతేగాకుండా ప్రత్యేకంగా లే అవుట్ ఏర్పాటు చేసి, డబుల్బెడ్ రూం ఇళ్లు కట్టిస్తామని అప్పటి సీఎం కేసీఆర్ కూడా ప్రకటించారు. చదువురాని మహిళలకు టెక్స్ టైల్పార్కులోని వస్త్రాల తయారీ ఫ్యాక్టరీల్లో ట్రైనింగ్ ఇప్పించి,అందులోనే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఆ హామీలన్నింటినీ ఏడాదిలోగానే నెరవేర్చి రైతులకు అండగా ఉంటామని చెప్పారు. కానీ ఆ తరువాత గత ప్రభుత్వ ఇచ్చిన హామీలను విస్మరించడంతో అక్కడి రైతులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు.

**ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి**

కాకతీయ మెగాటెక్స్ టైల్ పార్కు కోసం భూములు ఇచ్చిన రైతులకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించి, ఆ ప్రాంతాన్ని కొత్త గ్రామ పంచాయతీ చేస్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. గతజూన్ 29న హంటర్ రోడ్డులోని మెడికవర్ హాస్పిటల్ ఓపెనింగ్ తో పాటు గ్రేటర్ వరంగల్ అభివృద్ధి పనులపై రివ్యూ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు భూ బాధితులతో పాటు పార్కులో పనిచేసే ఉద్యోగులు కూడా ఇదే ఏరియాలో ఉండేలా కొత్త గ్రామ పంచాయతీని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఒక గ్రామానికి ఏమేం అవసరం ఉంటాయో అవన్నీ పార్క్ దగ్గర్లోనే ఉండేలా కాలనీ ప్రపోజల్స్ పంపాలని ఆఫీసర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీంతో వరంగల్ కలెక్టర్ సత్య శారద ఈ విషయంపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. భూములు కోల్పోయిన రైతులకు సంబంధించిన వివరాలతో సమగ్ర రిపోర్ట్ అందించారు. భూ నిర్వాసితులకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఇళ్లు కట్టించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రతిపాదనలు పంపించారు. వాటిని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వంకాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు భూ నిర్వాసితులకు స్టేట్ రిజర్వ్ కోటా కింద ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసింది. ఇందులో భాగంగా .5 లక్షలతో ఇళ్లు కట్టించి ఇచ్చేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వం మాటలతోనేకాలయాపన చేయగా.. తాజాగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్డర్స్ ఇష్యూ చేయడంతో భూ బాధితుల్లో హర్షం వ్యక్తమవుతోంది. మంత్రి శ్రీధర్ బాబు సభకు ఏర్పాట్లు పరిశీలించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి

కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ పైలాన్ ఆవరణలో శనివారం నిర్వహించే సభకి పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథులుగా విచ్చేయు చున్నారని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ పైలాన్ ప్రాంగణంలో శనివారం నిర్వహించే సభకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి స్థలాన్ని పరిశీలించి ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి పలు సూచనలు చేశారు. అనంతరం సభ సమావేశం వద్ద ఏర్పాట్లపై అధికారులతో కలిసి ఎంఎల్ఏ సమీక్షించారు. టెక్స్టైల్ పార్క్ నిర్మాణంలో భూమి కోల్పోయిన 863 మంది రైతులకు డ్రా పద్ధతిలో ప్లాట్ నెంబర్లను ఇవ్వబోతున్నమని, అనంతరం కాకతీయ టెక్స్టైల్ పార్క్ ను గౌ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సందర్శిస్తారని, అందుకు సంబంధిత చేయవలసిన ఏర్పాట్ల పై రివ్యూ మీటింగ్ ఏర్పాట్ల నిర్వహణ పై, తదితర అంశాలపై చర్చించనున్నారని తెలిపారు. ఇందుకు పరకాల నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# మేడారంలోఎస్పీ శబరీష్ మొక్కులు

## అమ్మవార్లకు చీరె,సారె సమర్పన..

## పోలీసు అధికారులకుశాలువాలతోసన్మానించారు..

## గద్దెలప్రాంగనం పరశీలించినవైనం..

## భక్తులకు సౌకర్యాలుకల్పించాలి

**తాడ్వాయి ప్రభాతవార్త:**

మేడారాన్నిజిల్లా ఎస్పి బరీష్ సందర్సించారు దేవతలకుచీరె, సారె ?ర్పించారు ఆయనవెంటములుగు డీస్పీ రవీందర్ ఉన్నారు. దేవతలకుమొక్కులు సమర్పించారు. ఆనంతరంగద్దెల ఆవరనలో పోలీసుఅధికారులుకు ఎండొమెంట్ అధికారులు,పూజారులు శాలువాలతో సన్మానించారు.

ఆతర్వాత గద్దెలపరిసరాలను పరశీలించి భక్తులకు సౌకర్యంగ ఉండేటట్లు ఏర్పాట్లు చూడమని ఈ ఓ కుసూచించారు మినిజాతరవస్తున్నందుణ భక్తులు పెరుగుతున్నారు జాగ్రత్తలె పడాలని సూచించారు. ఆయనవెంటపస్రా సి ఐ రవీందర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్ధి సిబ్బంది, పూజారులు ఉన్నారు. జిల్లా ఎస్పిమేడారాన్ని సందర్సించడం ప్రాదాన్యతను సంతరించుకుంది. ఇటీవాల మేడారంలో గద్దెలచుట్టు భూకంపం వచ్చినట్లు సి సి కేమెర లో వెల్లడైంది. మేడారంగ్రామస్తులు భయపడకుండా ధైర్యంగ ఉండాలని సూచనలిచ్చారు. అదేవిదంగా మేడారంలోని కమాండ్ కంట్రోల్ భవనాన్ని, పోలీసు స్టేషన్ నుపరశీలించారు.

# డబ్బులు వసూలు చేస్తే చర్యలు తప్పవు

**నడికూడ ఏ.పి.ఎమ్ రమాదేవి**

నడికూడ,ప్రభాతవార్త: నడికూడ మండలంలోని పలు గ్రామాల్లో మహిళా సమాఖ్య సంఘ వీవోఏలు మహిళా సంఘం సభ్యుల లోన్ పేరిట మహిళల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణల మేరకు వచ్చిన వార్తకు నడికూడ ఏ.పీ.ఎమ్ రమాదేవి వివరణ ఇచ్చారు.మహిళలు ఆర్థికంగా ఎదగడం కోసం బ్యాంకుల ద్వారా ప్రభుత్వమే మహిళలకు రుణాలు ఇచ్చి ఉపాది కల్పిస్తుంది మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.గ్రామాల్లో ఎవరైనా మహిళా సంఘాల వద్ద డబ్బులు తీసుకున్నా..డబ్బులు డిమాండ్ చేసినా.. చర్యలు తప్పవని వీవోఏలకు హెచ్చరించారు.వీవోఏలు డబ్బులు తీసుకోవాలని ఎలాంటి సర్క్యులర్ లేదన్నారు.ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినట్లయితే నేరుగా కార్యాలయానికి వచ్చి చెప్పవచ్చని వెంటనే చర్యలు తీసుకోబడునని మండల ఏపీఎమ్ మండలంలోని మహిళలకు తెలియజేశారు.

# నిర్లక్ష్యపు నీడలో మినీ మేడారం!

మొదటిపేజీ తరువాయి

బంగారం, వెండి వంటి ఆభరణాలు హుండీల్లో కానుకలుగా వేస్తున్నారు. ఎండోమెంట్ అధికారులు ఎల్లపుడూ పర్యవేక్షణ చేస్తున్నారు. గత నెలలో హుండీల లెక్కింపులో డబ్బులతో పాటు బంగారం, వెండి బాగా వచ్చింది. ఎండోమెంట్ అధికారులు, పూజారులు విస్మయం చెందారు.

**నిర్లక్ష్యపు నీడలోనే అధికారుల గణం :**

అధికారులు మాత్రం నిర్లక్ష్యపు నీడలోనే ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మినీ జాతర ఇంకా నెల రోజులు మాత్రమే ఉంది. పూజారుల నిర్వహించే సమావేశాల్లో పదే పదే తెలియజేస్తున్నారు. పనులు మూడు నెలలు మందుగానే చేపడితే నాణ్యతగా ఉంటాయి. అనే ఆలోచనతో ఆరు నెలల ముందుగానే తేదీలను వెల్లడించారు. అయినప్పటికీ అధికారుల్లో ఉలుకు, పలుకు లేకుండా పోయిందనే విమర్శలు వస్తున్నాయి. 9 శాఖల అధికారుల్లో ఏ శాఖ కూడా మేడారంను సందర్శించిన దాఖలాల్లేవంటున్నారు. కనీసం ఐటిడిఏ అధికారులు కూడా మినీ మేడారంపై సమావేశం మేడారంలో నిర్వహించకపోవడం గిరజనుల్లో అసంతృప్తి నెలకొంది. ముఖ్యమైన శాఖల అధికారుల్లో పారిశుధ్య అధికారులు తూ తూ మంత్రంగా వచ్చి వెళ్లారు. త్రాగునీటిశాఖ, ఆర్ అండ్‌బి, ఆరోగ్య శాఖ అధికారుల్లో చలనమే లేకండా పోయింది.

**జాతర నిర్వహణపై సమీక్ష సమావేశం లేనట్లేనా :**

మినీ జాతర నిర్వహణపై సమీక్ష సమావేశాలు లేనట్లేనా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఫిబ్రవరి 12, 13, 14, 15 తేదీల్లో జాతర నిర్వహిస్తున్నారు. జనవరి మాత్రమే మిగిలింది. అధికారులు ప్రతిపాదనలు పంపించారో లేదో కానీ ప్రభుత్వం నుండి కూడ ఉలుకు పలుకు లేకుండా పోయిందనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటి వరకు మినీ జాతరపై తూతూ మంత్రంగానే జిల్లా కేంద్రంలో సమీక్ష నిర్వహించారు.

మేడారంలో మాత్రం నిర్వహిచలేదు. అధికారులకు కూడా పట్టింపులేకుండా పోయింది. ఇప్పటికైనా మినీ జాతర నిర్వహణపై మేడారంలో సమీక్ష సమావేశం నిర్వహించి కొలిక్కి తెచ్చే బాధ్యత ఆయాశాఖల అధికారులకు ఎంతైనా ఉందని భక్తులు అంటున్నారు.

# డబ్బులు పాయే.. ఉద్యోగం రాదాయే

**మహబూబాబాద్,ప్రభాతవార్త:**

దేశంలో రోజురోజుకు ఘరానా మోసాలు జరుగుతూనె ఉన్నాయి. మోసపోయే వారు ఉన్నంత కాలం మోసం చేసే వారు పుడుతూనె ఉంటారు. ఇలాంటి సంఘటన మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో చోటుచేసుకుంది. గత 2021నుండి సదరు నాయకుని గారడి మాటలకు ప్రముఖుల నుండి సామాన్యుల వరకు అతని చేతివాటానికి బలైయ్యారు. సదరు నాయకుడు గతంలో బిఆర్ఎస్ పార్టీలో పనిచేయడంతో అతనిపై నమ్మకం కలిగి కచ్చితంగా ఉద్యోగం ఇప్పిస్తాడని ఒక్కొక్కరు లక్షల్లో డబ్బులను ఇచ్చారు. డబ్బులు ఇచ్చిన వారిలో మున్సిపాలిటిలోని ప్రముఖ వైద్యుడు, బిఆర్ఎస్ నాయకుడు సైతం ఉండడం గమనార్హం. అనేక మంది తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని కష్టపడి కూడబెట్టిన డబ్బును ఒకేసారి గద్దలాగా ఎత్తుకెల్లాడని బదితులు లబోదిబో మంటున్నారు. మరికొంతమంది తమకు ఉన్నటువంటి భూములను, ప్లాట్‌లను అమ్మి నగదును సదరు వ్యక్తిగా అప్పగించారు.

**డబ్బులు ఇచ్చిన వెంటనే కాల్‌లెటర్ పేరుతో మెసెజ్‌లు:**

బాధితులు తాము డబ్బులు ఇచ్చిన వెంటనే కాల్‌లెటర్ పేరుతో మెసెజ్‌లు రావడంతో వారు పూర్తిగా నమ్మి తమ పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాలైన విద్యుత్‌శాఖలో ఎఈలు, డిఈలు, హెల్పర్ తదితర ఉద్యోగాలు వస్తాయని వారు ఎంతగానో ఆశపడి వారు మరికొందరికి చెప్పడంతో వారు నాయకున్ని కలసి తమ పిల్లలకు కూడా బంగారు భవిష్యత్తు ఉండాలని కలలు గని డబ్బును మొత్తం సదరు నాయకుని చేతిలో పెట్టారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగాలు వస్తాయని మాయమాటలు చెప్పి బాధితులను నిండా ముంచాడు. తమ పిల్లలకు ఉద్యోగాలు ఇంకా ఎప్పుడు వస్తాయి అని అనేకసార్లు నాయకున్ని ప్రశ్నించగా త్వరలో వస్తాయి అని మాటలు చెప్పుకుంటూ కాలం వెళ్లదీశాడు. ఈ లోగా ఎన్నికలు రావడంతో ఎన్నికల బిజిలో పడి ఎన్నికల అనంతరం ఇప్పిస్తామని చెప్పారని తీరా ఇప్పుడు ప్రభుత్వం మారడంతో బాధితులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం మారిన వెంటనే నాయకుడు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్లు సమాచారం. చివరకు నాయకున్ని నిలదీయగా ప్రభుత్వం మారింది మీ డబ్బులు మీకు ఇస్తా అని ఇంకా మాయమాటలు చెబుతూనె ఉన్నట్లు సమాచారం. అయితే కొంతమంది బాధితులు గట్టిగా అడుగడంతో మరోకరి దగ్గర ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి డబ్బులు తీసుకొని వీరికి ఇచ్చినట్లు సమాచారం.

ఆ నాయకుని ఆస్తులు పుట్టలెక్క పెరిగాయి...

ప్రభుత్వ ఉద్యోగం ఆశతో అనేకమంది బాధితులు తాము కూడబెట్టుకున్న డబ్బును నాయకునికి అప్పజెప్పడంతో సదరు నాయకుని ఆస్తులు మాత్రం పుట్టలెక్కా పెరిగాయని స్థానికులు, బాధితులు చెబుతున్నారు. అయితే నాయకునికి తక్కువ సమయంలోనే ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయని పలువురు చర్చించుకుంటున్నారు. తమ డబ్బులతోనే ఈ ఆస్తులు కూడబెట్టుకున్నాడని బాధితులు లబోదిబో మంటున్నారు. ఇప్పటికైనా ఇలాంటి మాయమాటలు చెప్పె మోసగాళ్లను నమ్మకూడదని బాధితులు ఆవేదనతో తెలుపుతున్నారు.

# దేశాయిపల్లి పాఠశాలలో వైద్య పరీక్షలు

**దుగ్గొండి, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

మండలంలోని దేశాయిపల్లి పాఠశాలలో ఆర్‌బిఎస్‌కే ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.విద్యార్థులకు రక్తపూత పరీక్షలు హిమోగ్లోబిన్ పరీక్షలు చేశారు.

్తమన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల బారిన పడవద్దారు.అనంతరం విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రవికుమార్, ఉపాధ్యాయులు పర్విన్ ఫాతిమా, ఇంద్రసేనారెడ్డి, వాణి, అనంతరెడ్డి, రఘుపతి, ఉమారాణి, అరుణ్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మార్పిఎస్ ధర్మ యుద్ధ సమావేశం విజయవంతం చేయండి

**-దళిత రత్న కళ్లేపల్లి ప్రణయ్ దీప్**

**నెక్కొండ, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

మండలంలోని ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్ ఎమ్మార్పిఎస్ సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు.సమావేశానికి సభాధ్యక్షులుగా బిర్రు సుదర్శన్ మాదిగ మాజీ మండల అధ్యక్షుడు సమావేశానికి సభాధ్యక్షలుగా వ్యవహరించారు.సమావేశానికి ముఖ్య అతిథులుగా దళితరత్న కళ్లపల్లి ప్రణయ్ దీప్ మహాజన సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా ,తడుగుల విజయ్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ నర్సంపేట నియోజకవర్గం కో కన్వీనర్ మండల ఇంచార్జ్ నెక్కొండ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ డిసెంబర్ 11న నెక్కొండ మండల ఎమ్మార్పిఎస్ ధర్మ యుద్ద సమావేశం విజయవంతం చేయాలన్నారు.నెక్కొండలోని అన్ని గ్రామాల మాదిగ మాది ఉపకులాల ప్రతినిధులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ ప్రతినిధులు మారంపెల్లి కొమ్మాలుమాదిగ, ఇదంపాక ప్రకాషం మాదిగ, శ్యామ్ మాదిగ, మల్లయ్య మాదిగ, ఈదునూరి ప్రభాకర్ మాదిగ పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఓబిసి జిల్లా చైర్ పర్సన్

**నర్సంపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం ఓబిసి జిల్లా చైర్ పర్సన్ ఓర్సు తిరుపతి అందించారు.నర్సంపేట 3వ వార్డులోని వల్లభ్‌నగర్ ఎస్సీ కాలనీ వాసులైనటువంటి ఈసం స్వామి భార్య లత గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ మరణించారు.కావున వారి కుటుంబాన్ని పరామర్శించడానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఓబీసీ జిల్లా చైర్పర్సన్ ఓర్సు తిరుపతి అక్కడికి వెళ్లి వారికి ఆర్థిక సహాయంగా పదవరోజు దిన కార్యానికి 50కిలోల బియ్యం అందజేశారు.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో వారి యొక్క కుటుంబ సభ్యులకు సహాయ సహకారం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి కాలనీ వాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో చిన్నారికి తీవ్ర గాయాలు

కాటారం, డిసెంబర్ 6, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని చిదినేపల్లి గ్రామానికి చెందిన మంతెన శేఖర్ కూతురు చిన్నారి లాస్యశ్రీ తీవ్ర గాయాలు అయిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. సంఘటన జరిగిన వెంటనే చిన్నారి లాస్యశ్రీని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## పోలీసు శాఖలో హోంగార్డుల పనితీరు ప్రశంసనీయం

**-ఆర్మ్‌డ్ రిజర్వు అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్**

భూపాలపల్లి క్రైం, డిసెంబర్ 6, ప్రభాతవార్త



పోలీసు శాఖలో హోంగార్డుల పనితీరు ప్రశంసనీ యమని ఆర్మ్‌డ్ రిజర్వు అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్ అన్నారు. ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాలతో హోంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ శ్రీనివాస్ హాజరయి మాట్లాడారు. పోలీస్ శాఖలో ఒక భాగమై, పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ హోంగార్డులు అందిస్తున్న సేవలు కొనియాడదగినవని అన్నారు. విధి నిర్వహణలో హోంగార్డ్ అంకిత భావంతో సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో బాధ్యతయుతమైన సేవలు అందిస్తున్నారని అన్నారు. నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ, తమ కుటుంబ పరిరక్షణ కూడా చూసుకోవాలని హోంగార్డులకు సూచించారు. రిజర్వ్ ఇన్స్‌పెక్టర్‌లు నగేష్, రత్నం, ఆర్ఎస్సై సురేందర్ రెడ్డి, పోలీసు అధికారుల సంఘం నేత యాదిరెడ్డి, జిల్లా హోంగార్డులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్

**-జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

జిల్లాలో నేడు, రేపు ఎస్సీఆర్టీ ఆదేశానుసారం జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలు ఉంటాయని జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..కార్యక్రమం నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఏర్పాట్లు చేస్తూ సర్వసిద్ధం చేసినట్లు తెలిపారు. సైన్స్ ఫెయిర్‌లో 300సైన్స్ ఎగ్జిబిట్స్ 57ఇన్స్పైర్ ప్రదర్శనలు ప్రదర్శించబడతాయని అన్నారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ సెగ్గెం వెంకటలక్ష్మీ, మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, 10వ వార్డు కౌన్సిలర్ బద్ది సమ్మయ్యలు పాల్గొంటారని తెలిపారు. అవగాహన కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, సెక్టోరల్ అధికారులు రాజగోపాల్, లక్ష్మన్, రమేష్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మండల రవీందర్ రెడ్డి, శాంతినికేతన్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రాజేష్ కుమార్, డిసిఈబి అసిస్టెంట్ సెక్రటరీ శనిగరపు భద్రయ్య, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా దొడ్డే శంకర్

చిట్యాల, డిసెంబర్ 6 ప్రభాతవార్త:



ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల అధ్యక్షుడిగా మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన దొడ్డే శంకరును శంకర్ ను నియమించినట్లు జిల్లా ఇన్చార్జి నాయకుడు అంబాల చంద్రమోళి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మండల ఇన్చార్జి నాయకుడు నేరెళ్ల ఓదేలు అధ్యక్షతన అధ్యక్షతన జరిగిన సమావేశానికి అనిల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడా రు . ఎస్సీల వర్గీకరణ చేపట్టాలని ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కటుకూరి మొగిలి, మహిళ మండలాధ్యక్షురాలుగా మట్టేవాడ సుమలత, జిల్లా నాయ కులుగా నేరెళ్ల ఓదెలు, జేరి పోతుల ఓదెలు లను ఎన్నుకున్నట్లు చెప్పారు. జిల్లా నాయకుడు మట్టేవాడ రమేష్, నేరెళ్ల స్వప్న పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిని సన్మానించిన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు

నర్సంపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త



ఇటీవల ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆన్లైన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎన్నికైన తుమ్మలపల్లి సందీప్‌ను మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ శుక్రవారం సన్మానించారు. ఆయనతో పాటు వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిల్ల నరేష్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్‌కుమార్, నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, ఖానాపురం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలగందుల రాజు, దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ, చెన్నారావుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్‌లను శుక్రవారం నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ కోతి మమత, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఇస్లావత్ పద్మాబాయి, తూటి పావని, బుర్రి సునీత, నెక్కొండ బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారపు శిరీష, సిటీ ప్రధాన కార్యదర్శి బాణాల ప్రసన్న, నల్లబెల్లి మండల అధ్యక్షులు చెల్పూరి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## లక్కమారి కాపు ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

చెన్నారావుపేట,డిసెంబర్ 6, ప్రభాతవార్త



లక్కమారి కాపు సంఘం వారి ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. మండలంలోని ఖాదర్‌పేట గ్రామానికి చెందిన కూస సంపత్(55) అలాగే చెన్నారావుపేట గ్రామం నెం.1 కాలనీకి చెందిన అనుముల నర్సయ్య(72) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతి పట్ల విచారణ వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ వంతు సహాయంగా ఒక్కో కుటుంబానికి లక్కమారి కాపు కుల సంఘం నుండి 5000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కూస కుమారస్వామి, ఉపాధ్యక్షులు కొనకటిరాజు, లక్కమారి కాపు చెన్నారావుపేట మండల అధ్యక్షులు కూస వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి కూస రవికుమార్, సంఘం డైరెక్టర్లు సింగిరెడ్డి ప్రతాప్, పెండ్లి కుమారస్వామి, పెల్లి రాజేందర్, తోట రమేష్, పెండ్లి కొమరెల్లి, రాజశేఖర్, పెంతల రాజు, సింగిరెడ్డి సురేష్, సంఘ మాజీ అధ్యక్షుడు కూస రాజయ్య, మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి, అమీనాబాద్ పిఏసిఎస్ వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య, ఎరుకల రాజ్ కుమార్, గూడ కుమారస్వామి, పెంతల రవి, కూస శ్రీను, మధు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలిని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

దుగ్గొండి, డిసెంబర్ 6, ప్రభాతవార్త

మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన ఒరుగంటి కవిత ఇటీవల క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతిచెందారన్నారు. మృతురాలి కుటుంబానికి ఒరుగంటి తిరుపతి ముదిరాజ్ 10,000, ఒరుగంటి కిరణ్ ముదిరాజ్ 5000, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఒరుగంటి కుమారస్వామి ముదిరాజ్ 50కేజీల బియ్యం గ్రామ ముదిరాజ్‌లతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మోపా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ముదిరాజ్‌లను ఆదుకొని మనోధైర్యం కల్పించాలన్నారు. ముదిరాజ్‌లు చేయిచేయి కలిసి ఐక్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు దండు చిరంజీవి, పొన్నం రాజు, తాళ్లపల్లి రవీందర్, దండు శ్రీనివాస్, ఎలబోయిన రాజు, జెట్టబోయిన రాజు, ఒరుగంటి కుమారస్వామి, తిరుపతి, పులి రాజు, సతీష్, దేవేందర్, సమ్మయ్య, విష్ణు, నవీన్, శ్రవణ్‌కుమార్, కుమారస్వామి, వేణు, బండారి రాము, జెట్టబోయిన స్వామి, రమేష్, రఘుపతి, రాజ్‌కుమార్, ప్రశాంత్, ప్రకాష్, కృష్ణ, కమలహాసన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## గొల్లకురుమల సమస్యలను పరిష్కరించాలి

**-జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి మధుకర్**

చెన్నారావుపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త



గొల్లకురుమల సమస్యలు పరిష్కరించాలని గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం(జిఎంపిఎస్) జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ అన్నారు. శుక్రవారం మండల తాసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రషీద్‌కి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం గొల్లకురుమలకు గతంలో రెండోవిడత గొర్రెల పంపిణీ కోసం డిడిలు తీసిన వారందరికీ గొర్రెల పంపిణీ చేస్తామని మిగిలి ఉన్న వారందరికీ ఒక్కొక్కరికి రెండు లక్షల చొప్పున గొర్రెలు కొనుగోలు కోసం నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. హామీని తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా గొల్లకురుమలకు, గొర్రెలకు ప్రమాద భీమా అమలు చేయాలన్నారు. కాగా ఈనెల 12న చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మండల కార్యదర్శి జక్క రవి, ఉపాధ్యక్షులు కుక్కల అశోక్, జక్క వెంకటేశ్వర్లు, తోగరు కుమార్, కడారి బీరయ్య, కుక్కల రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## స్టాఫ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన నందిగామ విద్యార్థి

నల్లబెల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త



మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థి స్టాఫ్ బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న భూమా సాయితేజ అండర్ 17 విభాగం స్టాఫ్‌బాల్ క్రీడా పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైనారు. ఈ నెల 7వ తేదీ నుండి నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్న సాయితేజను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు నాగరాజు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

నెక్కొండ, డిసెంబర్ 6, ప్రభాతవార్త

మండలంలోని హరిచంద్‌తండాలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఎస్ఐ ఎం.మహేందర్ తెలిపారు. గ్రామానికి చెందిన రజావత్ రాములు అనే వ్యక్తి అక్రమంగా నాటు సారాయి తయారు చేస్తుండగా అతని వద్ద రూ.8వేలు, 20 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు, 500 లీటర్ల పానకంను ధ్వంసం చేసినట్లు రాములుపై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు.




# మహదేవపూర్‌లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

మహదేవపూర్, డిసెంబర్ 6, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలంలోని వివిధ కులసంఘపార్టీల అధికారుల అందరి సమక్షంలో ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి సభ అధ్యక్షులు నల్లబుగా ధర్మయ్య అధ్యక్షతన వహించి కార్యక్రమాన్ని నడిపించినట్లు తెలిపారు. మహదేవపూర్ తాసీల్దార్, ఎంపిడిఓ, డిప్యూటీ తహశీల్దార్ కృష్ణలు అందబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి అంబేద్కర్ ఆశయాలను కొనియాడారు. ఎమ్మార్పిఎస్ మహదేవపూర్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ మాట్లాడుతూ..అంబేద్కర్ అంటే ప్రపంచానికి మార్గ నిర్దేశాలు కల్పించిన గొప్ప సామాజిక దృక్పథం కలిగిన మహనుభావుడని అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, ఆల్ ఇండియా అంబేద్కర్ మండల అధ్యక్షులు లక్ష్మణ్, తూటిచెర్ల దుర్గయ్య, సీనియర్ నాయకులు మాదిగ యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి లింగాల నిఖిల్, దళిత సంఘ నాయకులు మెరుగు సమ్మయ్య, రేవెల్లి శేఖర్, బిఆర్ఎస్ పార్టీ నాయకుఉల ఆన్కరి ప్రకాష్, పెండ్యాల మనోహర్, దళిత నాయకులు రేవెల్లి శేఖర్, ఎమ్మార్పీఎస్ చింతకుంట సదానందం, లింగాల సుశాంత్, బెల్లంపల్లి జామువా, అంబాల వెంకటేష్, అంబాల దుర్గ ప్రసాద్, వివిధ కుల సంగాల నాయకులు, దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా జిల్లెల ఓదేలు యాదవ్

కాటారం, డిసెంబర్ 6, ప్రభాతవార్త



గత నెలలో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలు బుధవారం వెలువడగా కాటారం మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా గంగారం గ్రామానికి చెందిన జిల్లెల ఓదేలు యాదవ్ ఎన్నికైనట్లు తెలిపారు. ఈసందర్భంగా ఓదేలు యాదవ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీకి మంచి పేరు తీసుకొచ్చే విధంగా నడుచుకోనున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఎంతగానో సహకరించిన యువతీ, యువకులకు, శ్రేయోభిలాషులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గంగారం యూత్ కాంగ్రెస్ నాయకులు ఓదేలు యాదవ్‌ను అభినందించారు. రానున్న రోజుల్లో పార్టీలో ఉన్నత స్థానాల్లో ఉండి, మండలానికి పేరు, ప్రతిష్ట తీసుకురావాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీనుబాబు

కాటారం, డిసెంబర్ 6, ప్రభాతవార్త



కాటారం మండలం బొప్పారం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుని సోదరి మంతెన పూజ-ఓదేలు వివాహ వేడుకల్లో అదేవిధంగా మంతెన వెంకటయ్య-లక్ష్మీ కుమార్తె వివాహ ముస్తాబు వేడుకల్లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొని ఆశీర్వదింపజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కాటారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, ఎంపిటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షులు మహేష్ రవీందర్ రావు, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు, కాటారం మాజీ ఎంపిటీసీ జాడీ మహేశ్వరి-రమేష్, అయిత శకుంతల, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారతదేశ నిరంతర స్ఫూర్తి అంబేద్కర్

**-డివైఎఫ్ఐ నాయకులు నవీన్, శ్రీకాంత్**

కాటారం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

భారతదేశ నిరంతర స్ఫూర్తిడాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భూక్య నవీన్, ఆత్కూరి శ్రీకాంత్ అన్నారు. భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సభని కాటారం మండలకేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించగా ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరసయ్య, అధ్యాపకులు డాక్టర్ యాకుబ్, స్వామి, బిఎస్పీ జిల్లా నాయకులు బొడ్డు రాజ్‌కుమార్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షునిగా చీమల సందీప్

**-యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా చీటూరి మహేష్ గౌడ్**
**-హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు**
**-మంత్రి శ్రీధర్‌బాబు, శ్రీనుబాబులకు కృతజ్ఞతలు తెలిపిన సందీప్, మహేష్ గౌడ్**

కాటారం, డిసెంబర్ 6, ప్రభాతవార్త





ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా చీమల సందీప్, కాటారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా చీటూరి మహేష్ గౌడ్‌లు విజయం సాధించినట్లు కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ శ్రేణులు ప్రకటనలో వెల్లడించారు. తమపై నమ్మకంతో యూత్ కాంగ్రెస్ ఎన్నికల బరిలో నిలిపిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుకు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ గెలుపుకు సహకరించి అమూల్యమైన ఓట్ వేసి తమని గెలిపించిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. రానున్న రోజుల్లో మంథని నియోజకవర్గంలో, కాటారం మండలంలో యూత్ కాంగ్రెస్‌నీ మరింత బలపరిచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

## బంగారు పతకం సాధించిన కావేరి జ్యోతి

పలిమెల, డిసెంబర్ 6, ప్రభాతవార్త



కంబోడియా దేశంలో జరుగుతున్న పారా త్రోబాల్ పోటీలలో కావేరి జ్యోతి భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించి బంగారు పతకం కైవసం చేసుకున్నట్లు తెలిపారు. దివ్యాంగురాలైన జ్యోతి బంగారు పతకం సాధించడం పట్ల పలిమెల గ్రామంతో పాటు మండలవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు పలిమెల మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజి తిరుపతి హర్షం వ్యక్తం చేస్తూ కావేరి జ్యోతికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

కాటారం, డిసెంబర్ 6, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు మంతెన శ్రావణ్, మంతెన శ్రీనివాస్, సాయితేజ్, మంతెన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకోవాలి

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి**

కాటారం, డిసెంబర్ 6, ప్రభాతవార్త



యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య అన్నారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, యూత్ కాంగ్రెస్ కాటారం మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు, మాజీ ఎంపిటీసీ జాడీ మహేశ్వరి-రమేష్, మాజీ ఎంపిటీసీ మహేష్ రవీందర్ రావు, మాజీ సర్పంచ్‌లు రఘురాం, రఘువీర్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, సింగిల్ విండో డైరెక్టర్ చీమల సత్యం, నాయకులు కామిడి వెంకట్ రెడ్డి, కొట్టె ప్రభాకర్, మాచర్ల రాజేందర్, అయిత శకుంతల, ఐత వినయ్, సింగిరెడ్డి మధు, మంత్రి నరేష్, మేడిపల్లి కిరణ్, సుందిళ్ల ప్రభుదాస్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన గురుకులం క్రీడాకారులు

కాటారం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

జాతీయ స్థాయి యు/10 హ్యాండ్‌బాల్ పోటీలకు కాటారం ట్రైబల్ హ్యాండ్‌బాల్ అకాడమీ గురుకులం క్రీడాకారులు ఎంపికైనట్లు కళశాల ప్రిన్సిపాల్ బి.లాలు గురువారం తెలిపారు. 8నుండి 10వరకు హైదరాబాద్ జిల్లా తుక్కుగూడలో జరిగిన రాష్ట్ర స్థాయి యు/19 ఇయర్స్ హ్యాండ్‌బాల్ ఛాంపియన్ షిప్‌లో వరంగల్ జట్టు తరపున గోల్డ్‌మెడల్ సాధించినట్లు తెలిపారు. అందులో కాటారం హ్యాండ్‌బాల్ అకాడమీ గురుకులం క్రీడాకారులు ఆర్.చందర్, బి.నరేష్‌లు అత్యంత ప్రతిభ కనబరిచి ఈనెల 11నుండి 17వరకు పంజాబ్ రాష్ట్రంలోని లుధియానాలో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్‌జిఎఫ్ఐ కార్యదర్శి ఎస్.రమేష్ తెలిపారు. వీరి ఎంపిక పట్ల కళశాల ప్రిన్సిపాల్ బి.లాలు, వైస్ ప్రిన్సిపాల్ హెచ్.రాజేందర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి, పీడి మహేందర్, పిఈటి శ్రీనివాస్, కోచ్ మూల వెంకటేష్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.



# అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే నాగరాజు

*హసన్ పర్తి, డిసెంబర్ 6, ప్రభాతవార్త.*

వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు అన్నారు.. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధిలోని ముచ్చేర్ల గ్రామంలో సుమారు 30 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్ మరియు డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ కేఆర్ నాగరాజు, మాజీ జడ్పీ చైర్మన్ వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీమతి లకావత్ ధన్వంతి. అనంతరం ఎమ్మెల్యే గారు దశల వారిగా అన్ని డివిజన్ల పరిధి లోని విలీన గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సంహరించాలని కోరారు. కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి లేదా నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య మా దృష్టి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరం చేసే విధంగా కృషి చేస్తామన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచమని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను, డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందాన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. డిజిటల్ రేషన్, హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఒక పట్టణం, ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్నీ గుర్తు చేశారు.. అలాగే ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం మరియు సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇవ్వనున్న ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు ఇది చేతల ప్రభుత్వం దయచేసి ప్రజలందరూ బిఆర్ఎస్ బిజెపి నాయకుల మాయమాటలకు మోసపోకుండా అన్నం పెట్టే కాంగ్రెస్ పార్టీని హక్కున చేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ కార్పొరేటర్ వర్ణగంటి అరుణ, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మానీ శేఖర్ రావు, డివిజన్ అధ్యక్షుడు చిర్ర నరేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు దేవరకొండ అనిల్, చిర్ర రాము, ముట్టెడ భరత్, ఐలయ్య తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అంబేద్కర్ స్ఫూర్తితో సంక్షేమ పథకాలు

*శాయంపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

:భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని అంబేద్కర్ 68 వర్ధంతిని పురస్కరించుకొని ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే గంట సత్యనారాయణరావు మాట్లాడుతూ ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. నాటి నుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏడాదికి నియోజకవర్గంలో లక్షలాది ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు చర్యలు చేపట్టిందన్నారు. రైతులకు యాసంగి పంటకు కూడా బోనస్ అందించేందుకు



సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, చల్లా చక్రపాణి ,పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేణికుంట్ల సదయ్య, దుబాసి కృష్ణమూర్తి, నిమ్మల రమేష్ ,వైనాల కుమారస్వామి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదు నాగరాజు ,చిందం రవి, మార్కండేయ ,రవిపాల్, కట్టయ్య, రాజేందర్ వరదరాజులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన పోరాడిన యోధుడు భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్

**మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమ కొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**

*డిసెంబర్ 6 ప్రభాతవార్త బాలసముద్రం :*

బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ గారు హాజరైనారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం మాట్లాడుతూ... డా. అంబేద్కర్ భారతరత్న, న్యాయకోవిధుడు, రాజ్యాంగ నిర్మాతగా అనేక సేవలందించారని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనలో సాగుదామని పిలుపునిచ్చారు. పేదలకు హక్కులను కల్పించిన మహనీయుడు అంబేద్కర్ గారని కొనియాడారు. అణగారిన వర్గాల ఆశా జ్యోతి, బడుగు బలహీన వర్గాల ప్రతినిధి స్వరాష్ట్ర ఏర్పాటునకు అంబేద్కర్ ముందు చూపే కారణం అన్నారు. భారతరత్న, న్యాయకోవిధుడు, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధనలో సాగుదాం అని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సంకు నర్సింగ్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీ నారాయణ, వేణు, డివిజన్ అధ్యక్షులు పున్నం చందర్, సదాంత్, ఖలీల్, మనోజ్, నాయకులు సుంచు కృష్ణ, నయీమొద్దీన్, సల్వాజీ రవీందర్ రావు, పరుశురాములు, రాజు, శ్రీధర్ రావు, ఎస్కే మహమూద్, రామ్మూర్తి, రాజశేఖర్, యాదగిరి, విజయ్ రెడ్డి, మనోహర్, రాజేష్, దానం, కోండ్ర శంకర్, దేవమ్మ, పావణి, తస్లిమా, సానియా, లత, ప్రశాంత్, రఘు, రాకేష్ యాదవ్, మహేష్, జగన్, ఉపేందర్, రమేష్, అనిల్, విజయ్, రాజశేఖర్, భిక్షపతి, వీరస్వామి, శ్రీకాంత్ చారి, స్నేహిత్, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.



# హసన్ పర్తి లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

*హసన్ పర్తి, డిసెంబర్ 6, ప్రభాతవార్త.*



ప్రపంచ రాజ్యాంగాలన్నింటిలో ఒక గొప్ప రాజ్యాంగాన్ని భారతదేశానికి రచించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మాల మహానాడు మండల అధ్యక్షుడు పోతరాజు ప్రభాకర్ పేర్కొన్నాడు . డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వ కాలంలో భారతదేశంలో ప్రభుత్వానికి పన్ను కట్టిన వారికే ఓటు హక్కు ఉండేది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశంలోనివసించే 21 సంవత్సరం నిండిన స్త్రీ,పురుషులకు సమానమైనటువంటి ఓటు హక్కు అందరికీ కల్పించాలని భావించి ప్రభుత్వం తో పోరాటం చేసి ఓటు హక్కును మనకు కల్పించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. స్వాతంత్రం రాకముందు ఉన్న అంటరానితనం, అస్పృశ్యత ,సతి సహగమనం విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. కుల మత వర్గ ప్రాంతీయ భేదాలు లేకుండా ఈ భారత దేశంలో ప్రతి పౌరుడు వివిధ ప్రదేశాలకు పోయి బతకడానికి అవకాశం కల్పించి రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది. అట్టి రాజ్యాంగాన్ని కుటీల రాజకీయ నాయకులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు రిజర్వేషన్ లేకుండా తీసివేయడానికి చేస్తున ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పోతరాజు ( సుక్క) ప్రభాకర్, మల్లికార్జున్, గణేష్, పప్పుల గణపతి, పోతరాజు చిన్నస్వామి, పోతరాజు లక్ష్మీనారాయణ, రమేష్, ఆరేపల్లి పవన్, బోడ యుగంధర్, గిన్నారపు రవీందర్, పుల్లా రవీందర్, పావు శెట్టి శ్రీధర్, చంద్రమోహన్, ఆరేపల్లి శ్రవణ్ తదితరులు నివాళులు అర్పించారు.




# రాయపర్తి మండల కేంద్రంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

*రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 6*

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ శాశ్విత విగ్రహాల కమిటీ అధ్యక్షులు దళితరత్న అయిత మల్లేష్, అంబేద్కర్ వాది ప్రధాన కార్యదర్శి గారే శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రూపకర్త బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి దళితరత్న అయిత మల్లేష్, అంబేద్కర్ వాది గారే శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, మండల మాజీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, మండల నాయకులు మల్యాల నరసింహమూర్తి, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్, తీన్మార్ మల్లన్న టీం పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ గాడి పెల్లి యాకన్న, గూగులోత్ యాకూబ్ నాయక్, ఐత లక్ష్మణ్, ఐత కుమార్, గారే ప్రవీణ్, పిరని యాకయ్య, కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పాల్గొన్నారు.

# మండల యువజన అధ్యక్షుడి గా వీర సుదకర్

*హసన్ పర్తి, డిసెంబర్ 6, ప్రభాతవార్త.*



హసన్ పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గ్రేటర్ 55వ డివిజన్ భీమారం కు చెందిన వీర సుధాకర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువజన విభాగంలో నిర్వహించిన ఎన్నికలలో గెలుపొందారు. మొత్తం 12 మంది పోటీ నిలువగా వీర సుధాకర్ 1200 ఓట్ల మెజారిటీ తో గెలుపొందినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ తన గెలుపుకు సహకరించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులకు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులకు, పార్టీ అభిమానులకు, ముఖ్యంగా తనకు ఓటు వేసి గెలిపించిన యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తానని అన్నారు.

# శివాలయం పున నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

*హసన్ పర్తి, డిసెంబర్ 6, ప్రభాత వార్త*

. హసన్ పర్తి మండలంలోని అనంతసాగర్ గ్రామంలో అనంతపద్మనాభ స్వామి, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాల పున నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మాజీ జడ్పీ చైర్మన్ వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీమతి లకావత్ ధన్వంతి. అనంతరం పాత శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా అయ్యగారు వేద మంత్రాలతో ఎమ్మెల్యే నాగరాజు, కోఆర్డినేటర్ లకావత్ ధన్వంతి లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ వైస్ చైర్మన్ శ్రీ నిమ్మానీ శేఖర్ రావు, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిలుక కుమార్, బండ చంటి, రామంచ దయాకర్, వట్టే శ్రీనివాస్ రెడ్డి, వట్టే బుచ్చి రెడ్డి, రామంచ ఐలయ్య తో పాటు హసన్ పర్తి మండల, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరంగల్ వన్ డిపోలో బి.ఆర్ అంబేద్కర్ 68వర్ధంతి

*డిసెంబర్ 6, ప్రభాతవార్తబాలసముద్రం*

:వరంగల్ వన్ డిపోలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి డిపో మేనేజర్ వంగల మోహన్ రావు ముఖ్యఅతిథిగా హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఘనంగా నివాళులర్పించారు. ప్రపంచ దేశాలు కొనియాడే మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశాడని అన్నారు. విభిన్న జాతులు విభిన్న మతాలు విభిన్న సంస్కృతులు ఉన్న మన దేశానికి రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. తను రచించిన రాజ్యాంగంలో స్త్రీలకు సమాన హక్కులు కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ కుమార్, ఎం.ఎఫ్ శ్రీనివాస్, డిపో ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజారపు మొగిలి, డిపో కార్యదర్శి డి శ్రీనివాస్, జోనల్ నాయకులు బట్టు స్వామి, రీజనల్ కమిటీ నాయకులు అయిత ప్రభాకర్, ట్రెజరర్ మల్లికార్జున్, గ్యారేజ్ సెక్రెటరీ ఆర్ కొమరయ్య, రాజు, ఎస్ ఆర్ కుమార్, సరళ దేవి, డి సి అనిత, చైర్మన్ ఎల్.ఆర్ దాస్, అమరేందర్,

## ములుగు జిల్లా కలెక్టర్ పైన చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

### టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలురాజు.

**ములుగు, డిసెంబర్ 6 ప్రభా తవార్త :** 5 వ తేదీ గురువారం రోజున ములుగు జిల్లా కలెక్టర్‌పై ఒక పత్రికలో ప్రచురించిన కథనం మరియు అందులో ఉపయోగించిన అనుచితమైన వ్యాఖ్యలు మనస్సు నొప్పించే విధంగా రాసిన బాషా పదాలకు నిరసనగా శుక్రవారం జిల్లా టిఎన్జివోస్, టిజివోస్ మరియు ఇతర సంఘాల ఆధ్వర్యంలో తేదీ 06.12.2024న ఉదయం 10.30 గంటలకు కలెక్టర్ కార్యాలయం ఆవరణలో అత్యవసర ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఎన్జివోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు మాట్లాడుతూ కలెక్టర్ అనునిత్యం ములుగు జిల్లాలో ప్రజా సమస్యలపై పోరాడుతూ, ఉద్యోగులతో, అధికారులతో మరియు జిల్లా ప్రజలతో అందుబాటులో ఉంటూ అభివృద్ధి పథంలో ములుగు జిల్లా అను ముందుకు నడిపిస్తున్న తరుణంలో, పత్రిక లో రాసిన విషయాలు మా మనసును బాధించాయని జిల్లా పాలనాధికారి మీద చేసిన అసభ్యకరమైన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ఉద్యోగస్తులందరి తరపున డిమాండ్ చేశారు. భాషను వాడుతున్న ఆ పత్రిక విలేకరిపైన క్రిమినల్ కేసులు చట్టాపరమైన కేసులు పెట్టాలని మరియు భవిష్యత్తులో ఇలాంటి సంఘటన



జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆరు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ.మహేందర్ జి, ఎ.రాజ్ కుమార్ ఏవో, తాసిల్దార్ విజయభాస్కర్, ఎంపీడీవో ఆర్ రామకృష్ణ, టీజీవో జిల్లా కార్యదర్శి జీవన్ కుమార్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి మేడిచైతన్య, నాలుగో తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు గుగులోతు రమేష్, అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత, ఏ కుమారస్వామి ఉపాధ్యక్షులు, యుగంధర్ రెడ్డి శ్రీధర్ రావు, మేఘన, శ్రీవాణి, సౌమ్య రెడ్డి, సింధుజ , జేసింత, ప్రియదర్శిని, సునీల్ కుమార్ రాంగోపాల్, రఘు భారం సింగ్ మొదలగువారు పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాల ఐక్యతే అంబేద్కర్ కు నివాళి

### కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జన్ను దేవేందర్

*ములుగు, డిసెంబర్ 6, ప్రభాతవార్త :*

అట్టడుగు వర్గాల ఐక్యతలోని అంబేద్కర్ ఆశయాలు ఉన్నాయని సామాజిక న్యాయం సాధన కోసం ఐక్యంగా పోరాడాలని కెవిపిఎస్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను దేవేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం పందికుంట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 68వ,వర్ధంతి సభలో జన్ను దేవేందర్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాలను ఐక్యం కాకుండా విచ్ఛిన్నం చేస్తూ విద్వేషాలు రెచ్చగొడుతూ మనువాద శక్తులు కుట్రలు కుతంత్రాలు చేస్తున్నాయని విమర్శించారు. మనువాదం మనుషుల్ని ముక్కలు చేస్తే బాబాసాహెబ్ అంబేద్కర్ వ్రాసిన భారత రాజ్యాంగం చట్టం ముందు అందరు సమానులేనని పేర్కొన్నదని చెప్పారు. అంబేద్కర్ ను ప్రపంచమంతా కీర్తిస్తుండగా జ్ఞాన సంపన్నుడిగా కీర్తిస్తుంటే మనదేశంలో ఒక ఉపకులం నాయకుడిగా పరిమితం చేస్తూ ఆయనను కించపరుస్తున్నారని విమర్శించారు. అట్టడుగు వర్గాల రిజర్వేషన్లలో అసమాన అన్యాయం ఉండకూడదన్నారు. సమానత్వం సామాజిక న్యాయం



కోసం ఐక్యంగా ఉద్యమించాలన్నారు. నేటి బిజెపి సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తుందని తద్వారా రిజర్వేషన్లను సమాధి చేస్తుందన్నారు రాజ్యాంగ రక్షణ ,రిజర్వేషన్ల పరిరక్షణ కోరుతూ రాబోయే రోజులలో సామాజిక తరగతులు సమరభేరి మోగించాలన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు దుప్పటి ప్రసాద్, బట్టు ప్రకాష్, ఇల్లెందుల ,అనిల్ సూరయ్య, జగదీష్, నాగరాజ్, అన్నమయ్య , సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం బీఆర్ఎస్




*మంగపేట డిసెంబర్6, ప్రభాతవార్త .*

.కమలాపురం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు..కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే శ్రీ హరీష్ రావు, హుజరాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాడి కౌశిక్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిల అరెస్టుల నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనలకు పిలుపు నిచ్చాయి. దీంతో అలర్ట్ అయిన పోలీసులు ముందస్తు చర్యలలో బాగంగా ములుగు జిల్లా లోని మంగపేట మండలంలోని ముఖ్య నాయకులను, జిల్లా నాయకులను,మండల నాయకులను, పార్టీ సీనియర్ నాయకులను ఈరోజు అరెస్ట్ చేసిన సందర్భంగా కమలాపురం బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్, జిల్లా నాయకులు పప్పు వెంకట్ రెడ్డి, బీఆర్టీయు ములుగు జిల్లా అధ్యక్షులు ఎస్కె కుర్బాన్ ఆలీ, పీఏసీఎస్ డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు లు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కక్ష సాధింపు చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజలకి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, అమలు చేసే సత్తా లేక ప్రశ్నించే వారిపై హౌస్ అరెస్టులు, అక్రమ అరెస్టులు చేస్తున్నారు అని పేర్కొన్నారు . ఇలాంటి అక్రమ అరెస్టులకు, గృహ నిర్బంధాలకు బి ఆర్ ఎస్ నాయకులు అదిరేది లేదు, బెదిరేది లేదు, మాకు పోరాటాలు, ఉద్యమాలు, కేసులు, అరెస్టులు కొత్త కావని ఆరు గ్యారంటీలతో.. ఆశలు కల్పించి, ప్రజా ప్రభుత్వమని నమ్మించి ఏడాది పాలనలో వెలుగులతో నిండిన తెలంగాణ సంక్షేమానికి తూట్లు పొడిచి ఆరు గ్యారంటీలతో ఆశలు కల్పించి రైతులు, నిరుద్యోగులను మోసం చేసి ఆడపడుచులకు ఇచ్చిన హామీలను మరిచి వృద్ధులు, వికలాంగులను వంచించారని ఇలాఎన్నో సమస్యలను సృష్టించి ప్రజలను నమ్మించి అడ్డగోలు హామీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజులలో ప్రజలే బుద్ధి చెబుతారని సమావేశం లో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మంగపేట మండలం ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి,పార్టీ సీనియర్ నాయకులు, ఈదునూరి రవీందర్,మండల సంయుక్త కార్యదర్శి చీకుర్తి సుధాకర్, గుడిసేవ నాగేశ్వరావు, పాలమాకుల సోమ నర్సయ్య,గ్రామ ఎస్సీ సెల్ కమిటీ ఉపాధ్యక్షుడు గంగెర్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జాడి రవి, గణేష్, గ్రామ సోషల్ మీడియా ఇన్చార్జి బీస్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఆర్థిక సహాయం

**మంగపేట డిసెంబర్6, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని బుచ్చంపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దిగొండ యకంతం వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అంద జేయడం జరిగింది అదేవిధంగా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారి కుంబానికి జరిగింది. ఈ కార్యక్రమంలో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, ములుగు జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపల్లి వెంకటేశ్వర్లు, హ్యూమన్ రైట్స్ చైర్మన్ బండ్ల జగన్ మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మాసిరెడ్డి వెంకట్రెడ్డి, సీనియర్ నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎంపెల్లి వీరస్వామి, బాసరికారి హరికృష్ణ, కొండల్ రెడ్డి, రాచకొండ సోమయ్య, మండల యూత్ గౌరవ అధ్యక్షులు జంగం భానుచందర్,పల్లె శోభన్ బాబు,యుగంధర్ రెడ్డి, నక్క శీను,పాల్గొన్నారు.



# ములుగు వార్త

## ఉద్యోగాలు సంపాదించడానికి యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

### ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

**ములుగు, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** జిల్లా లోని యువత ఉద్యోగాలు సాధించడానికి కావాల్సి న నైపుణ్యాలను పెంచుకోవడానికి తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ నాలెడ్జ్ సంస్థ టాస్క్ ద్వారా డిసెంబర్ నెలలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ నాలెడ్జి అనేది పరిశ్రమకు నాణ్యమైన మానవ వనరులు, సేవలను మరియు ప్రభుత్వం అకాడె మియా ల మధ్య సమన్వయాన్ని తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన లాభాపేక్ష లేని సంస్థ అని అన్నారు.రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవ తొ యువత ఉద్యోగాల సాధించడానకి కావాల్సి న నైపుణ్యాలను పెంచు కోవడానికి అవసరమైన స్కిల్ సెంటర్ ను డిసెంబర్ లో ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు దిగ్గజ సంస్థలో ఉద్యోగవకాశాలు కల్పించడానికి అవసరమైన నైపుణ్యాలు ఆంగ్లంలో మాట్లాడటం, ఇంటర్వ్యూలు ఎదుర్కొనేల, ఆత్మ విశ్వాసం, వ్యక్తిగత సామర్థ్యాలు పెంచడం, బృందాలు నడిపించగల నైపుణ్యా లను టాస్క్ శిక్షణా కేంద్రల ద్వారా నిరుద్యోగ యువతకు టెక్నికల్ నాన్ టెక్నికల్ కోర్సు శిక్షణ ఇవవనున్నట్లు ఇట్టి శిక్షణ తరగతులకు డిగ్రీ పూర్తి చేసిన యువత తేది.15.12.2024 లోపు జిల్లా ఉపాధి కల్పన అధికారి, ములుగు జిల్లా కార్యాలయం లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వవర్ధంతి

*గోవిందరావుపేట ప్రభాతవార్త*

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని పసర గ్రామపంచాయతీ ఆవరణంలో శుక్రవారం ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను ఘనంగా ఎం ఎస్ పి పార్టీ జాతీయ నాయకులు చతిస్గడ్ రాష్ట్ర ఇంచార్జి ఇరుగుపైడి మాదిగ, ఎం ఎస్ పి పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యామ్ బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఘన నివాళిర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, ఇరుగు పైడి మాదిగ మాట్లా డుతూ, అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.ప్రపంచ మేధావి పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆయన మరణం అణగారిన వర్గాలకు తీరని లోటు, ఆయన రాసిన భారత రాజ్యాంగ ప్రకారమే నేటి వరకు సమాజంలోని బడుగుబలహీన వర్గాలకు, వార్డు నెంబర్ నుంచి పార్లమెంట్ మెంబర్ దాకా, అటెండర్ నుంచి ఐఏఎస్ ఐపీఎస్ వరకు ఉన్నత చదువులు అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఆయన చేసిన పోరాట కృషి ఫలితమే నేడు పేద ప్రజల లబ్ధి పొందుతున్నారని ఈ సందర్భంగా ఇరుగుపైడి మాదిగ కొనియాడారు. మడిపల్లి శ్యామ్ మాదిగ మాట్లాడుతూ, సమ సమాజ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర కీలకమని కొనియాడారు, ప్రపంచం గర్వించదగిన ప్రముఖులలో ముఖ్యుడు మన అంబేద్కర్ అని,భారతదేశంలో ఉన్న అన్ని రకాల వ్యవస్థలకు రూపకల్పన చేసి మన దేశాన్ని ప్రపంచానికి తెలిసేలా చేసిన మహోన్నత వ్యక్తి మన అంబేద్కర్ అని,రాజ్యాంగ శిల్పి,ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎనగందుల మొగిలి మాదిగ, అంబేద్కర్ సంఘం గ్రామ అధ్యక్షులు ఫంగ శ్రీను మాదిగ, దీపాక కృష్ణ, ఎనమదినేని శ్రీనివాస్, గడ్డం ప్రవీణ్ మాదిగ , వేలుపుల సాంబయ్య మాదిగ, మామిడి శేఖర్ మాదిగ, కందికట్ల లడ్డుమాదిగ, దీపాక శ్రీరామ్ మాదిగ,తదితరులు ఉన్నారు.



# అంబేద్కర్ అందరివాడు
# అంబేద్కర్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి

**ఘనంగా 68వ వర్ధంతి వేడుకలు.**

**ఏటూరునాగారం రూరల్, డిసెంబర్ 06 (ప్రభాతవార్త).** మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలోని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు అంబేద్కర్ 68 వ వర్ధంతి వేడుకలను శుక్రవారం జాతీయ తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో దళిత ప్రజా సంఘాలు ఘనంగా నిర్వహించారు. జాతీయ తెలంగాణ మాల మహానాడు దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏటూరు నాగారం లో నిర్వహించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68 వర్ధంతి కార్యక్రమంలో జాతీయ తెలంగాణ మాల మహానాడు నాయకులు, దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు పాల్గొని అంబేద్కర్ కి నివాళులర్పించిన జాతీయ మాల మహానాడు రాష్ట్ర నాయకులు గంపల శివకుమార్, దళిత సంఘాల నాయకులు నామ కరం ్నచదు గాంధీ, చెన్నూరి బాలరాజు,వేల్పుల సమ్మక్క, మాజీ ఎంపీ టీసీలు బెడిక రమేష్, వావిలాల నరసింహా రావు తదితరులు పాల్గొని అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాధికార పోరాటం చేయాలి అన్నారు. డా బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ మహ నీయునికి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుల వ్యవస్థ, అంటరాని తనం, అస్పృశ్యత కోట్లాది ప్రజల జీవితాలకు మానవీయ హుందాను నిరాకరించాయి. ఇలాంటి వివక్షపూరిత సమాజంలో పుట్టిన ధ్రువతార డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. దళిత జాతులను కులం పేరుతో మంచినీటికి దూరం చేసిన అగ్రకుల సమాజానికి వ్యతిరేకంగా మహారాష్ట్ర లోని నాసిక్ పట్టణంలో ఖిమహాద్ చెరువుఖి పోరాటం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇది భారతదేశంలోనే మొదటి మానవ హక్కుల ఉద్యమం. దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. అనేక కుట్రల వలన అవి ఆచరణ సాధ్యం కానప్పటికీ నేటి రిజర్వేషన్ వ్యవస్థకు మూలమైనవి. 1927లో అంబేడ్కర్ ఖిబహిష్కృత భారత్ఖి అనే పత్రికలో తిలక్ అంటరానివాడిగా పుట్టి ఉంటే ఖిస్వరాజ్యం నా జన్మ హక్కుఖి అనేవాడు కాదు, అస్పృశ్యతా నివారణ నా ధ్యేయం, నా జన్మ హక్కు అని నినదించేవాడని రాశారు. అంబేద్కర్ రాకతో అణచివేతపై దిగువ కులాల పోరాట ఉద్యమాలు ప్రాంతీయ పరిధిని దాటి జాతీయస్థాయికి విస్తరించాయి. అవి ఖిబోధించు, సమీకరించు, పోరాడు అనే నినాదాలతో అందరిని సంఘటితం చేశాయి. అస్పృశ్యత, అంటరాని తనం వంటి సమస్యల పరిష్కారంలో గాంధీతో అంబేద్కర్ విభేదించారు. అంటరాని కులాలు ఆర్థికంగా, రాజకీయంగా బలపడనిదే వారి సమస్యలకు పరిష్కారం దొరకదని భావించారు. అందుకే వీరికి రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులను పొందుపరిచారు. భారత రాజ్యాంగ రచన కమిటీకి అధ్యక్షత వహించారు. మన దేశ పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రాశారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను అందులో చేర్చి ఖిభారత రాజ్యాంగ పితఖిగా వెలు గొందాడు. పీడనకు గురైన వర్గాలకు ప్రత్యేక రిజర్వేషన్స్ కల్పించాడు. అగ్రకులాల కుట్రలు వేదించి అందిరికీ ఓటు హక్కును కల్పించి, రాజకీయ సమానత్వం సాధించాడు. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ మంత్రివర్గంలో న్యాయశాఖ మంత్రిగా స్త్రీల ఆస్తి హక్కు కొరకు పోరాడారు ఆయన అన్ని వర్గాల ప్రజల సమస్యలకు సబబైన పరిష్కారం చూపారు జీవిత చరమాంకంలో అంబేడ్కర్ ఖినా పుట్టుక నా చేతిలో లేదు కానీ, నా చావు నా చేతిలో ఉందిఖి అని ప్రకటించి హిందూ కూడిన బౌద్ధాన్ని స్వీకరించారు. 1956 డిసెంబర్ మతాన్ని వీడి మానవీయ విలువలతో 6న తుది శ్వాస విడిచారు. నేడు ప్రతి వ్యక్తికి అమ్మ జన్మనిస్తే, అంబేద్కర్ రాజ్యాంగం జీవితాన్ని ప్రసాదిస్తుంది. ఆయన సామాజిక, ఆర్థిక, రాజకీయ అంతరాలపై లక్ష పేజీల సాహిత్యాన్ని మనకు అందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి. నిచ్చెనమెట్ల కుల వ్యవస్థలో సామాజిక అస మానతలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప నాయకుడు అందుకే ఐక్యరాజ్య సమితి అంబేద్కర్ను ప్రపంచ మేధావిగా గుర్తించిది. ఆయన జయంతిని ఖిప్రపంచ చెప్పక విజ్ఞాన దినోత్స వంఖిగా ప్రకటించడం మనందరికీ గర్వించ దగ్గ విషయం కానీ, ఇప్పటికి ఆయనను దళిత నాయకుడుగా మాత్రమే సమాజం కీర్తించడం బాధాకరం. అన్ని వర్గాలకు హక్కులు కల్పించిన విశ్వమానవుడు. నేడు మనమంతా రాజ్యాంగం వ్యవస్థ కల్పించిన హక్కులతో విలాస జీవితాలు అనుభవిస్తున్నాము తప్ప, ఆయన ఉద్యమ రథాన్ని ముందుకు తీసు కెళ్లడంలో విఫలమవుతున్నాము, అయినప్పటికీ అగ్రకుల పార్టీలు ఆర్థికంగా బలహీన వర్గాలకు 10శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించు కొన్నాయి. ఇది వారి జనాభా కన్నా అధికం. అయినప్పటికీ వెనకడిన వర్గాలు ఈ విషయాన్నీ ప్రశ్నించకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో దేశంలో మెజార్టీ జనాభా గల బీసీ, ఎస్సీ, ఎస్టీలు చేయాల్సింది రాజ్యాధికార యుద్ధం తప్ప మరోటి కాదు. నేడు అన్నివర్గాల ఆత్మఘోషను వినిపించే భారత రాజ్యాంగ ఉనికికే ప్రమాదం పొంచి ఉంది. అగ్రకుల పార్టీలు ఒకటై రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నంలో ఉన్నాయి. రాజ్యాంగ రక్షకులు ఒకవైపు రాజ్యాంగాన్ని మార్చేందుకు సంకల్పించిన శక్తులు మరొకవైపుగా దేశ రాజకీయ యుద్ధం జరుగుతుంది. కావున ఎన్నికల్లో అగ్రకుల ఆధిపత్య పార్టీలకు వ్యతిరేకంగా ఓటు అనే ఆయుధంతో బడుగు, బలహీన వర్గాల రాజ్యాధి కార యుద్ధం చేయాలి. అప్పుడే సామాజిక, ఆర్థిక సమానత్వం సాదించ బడుతుంది. స్వేచ్ఛ, పన్న సమానత్వం, సోదర భావం అనే రాజ్యాంగ స్ఫూర్తి కొనసాగుతుంది. అంబేద్కర్ కోరుకున్నది కూడా అదే అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ తెలంగాణ మాల మహానాడు నాయకులు దళిత ప్రజాసంఘాల నాయకులు గంపల శివకుమార్, నమ కరం చందు గాంధీ, చెన్నూరి బాలరాజు, వేల్పుల సమ్మక్క, మాజీ ఎంపీటీసీలు, బెడికె రమేష్, వావిలాల నరసింహారావు, గద్దల నవీన్, కర్రీ రవికుమార్, సునార్కాని శ్యాము తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

**అట్లహాసంగా సీపీఎం జిల్లా రెండవ మహాసభలు, భారీ ర్యాలీ**

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

**ఏటూర్‌నాగారం, డిసెంబర్ 06, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధనాలను ప్రజలు ఉధ్యమాలు ఉధృతం చేసి ఎండగట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపు నిచ్చారు. ఏటూర్ నాగారం మండల కేంద్రంలో శుక్రవారం సీపీఎం రెండవ మహాసభలను అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జెడ్పిహైస్కూల్ నుండి భారీ ర్యాలీ, డీజె సౌండ్స్, కోయ డోలి నృత్యాలతో మహా సభ ప్రాంగణానికి చేరుకోవడం జరిగింది. తుమ్మల వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ పెట్టుబడిదారి విధానం సంభోభంలోకి కూరుకు పోతుందని, ప్రజలాంతా ఎర్ర జెండా వైపు చూస్తున్నారని అన్నారు. దీనికి నిదర్శనం శ్రీలంకలో ఎర్రజెండా రాజ్యాధికారం రావడమేనని అన్నారు. బూర్జువ పార్టీలు ఒకరిని ఒకరు విమర్శించుకుంటూ ప్రజా సమస్యలను పరిష్కరిండం లేదంటున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారెంటీ అమలును పక్కన పెట్టి హైడ్రా, మూసీ సుందరీకరణ పేరుతో ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. రైతన్నకు రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయకుండా మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కార్మికుల కనీస వేతనం అమలు చేస్తామని, అధికారంలోకి వచ్చిన తరువాత ఆ ఊసే లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు తక్షణమే అమలు చేయకుంటే ఉధ్యమాలు ఉధృతం చేయాల్సి ఉంటుందని హెచ్చ రించారు. భద్రాచలం మాజి ఎంపి మిడియం బాబురావు సభను ఉద్దేశించి మాట్లాడుతూ షెడ్యూల్డ్ ప్రాంతంలో ప్రభుత్వం ఫిన్త్ షెడ్యూల్డ్ ప్రాంతంలో దోచుకుంటున్నారని అన్నారు. గిరిజనుల హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. ఆదివాసీల సమస్యలైన విద్యుత్, త్రాగునీరు, రోడ్లు, పలు మౌలిక



వసతులను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలు, కులం సర్టిఫికెట్లు ఎస్టీ కోయ అని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, బండారు రవి కుమార్, మచ్చ వెంకటేశ్వర్లు, పిట్టల రవి, బి. సాంబశివ, రత్నం రాజేందర్, ఎండి. దావూద్, కొప్పుల రఘుపతి, జ్ఞానం వాసు, సౌమ్య , వంక రాములు, చిరంజీవి, సుధాకర్, ఐలయ్య, గఫూర్ పాషా, చిట్టిబాబు, మల్లారెడ్డి, చిటమట రమేష్, యాకూబ్ పాషా, ప్రసాద్ చిన్నా తదితరులు పాల్గొన్నారు.




## ఏటూర్‌నాగారం వార్త

# డా.బిఆర్.అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి

**ఘనంగా 68వ వర్ధంతి వేడుకలు**



**ఏటూర్‌నాగారం, డిసెంబర్ 06, ప్రభాతవార్త:** డా. బిఆర్ అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరం ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో దళిత ప్రజా సంఘాలు ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్నటువంటి డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద 68వ వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. పలు సంఘాల నాయులు పాల్గొని అంబేద్కర్‌విగ్రహానికి పూల మాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్బంగా పలువురు వక్తలు దళిత జాతులను కులం పేరుతో మంచినీటికి దూరం చేసిన అగ్ర కుల సమాజానికి వ్యతిరేకంగా మహారాష్ట్రలోని మాట్లాడు నాసిక్ పట్టణంలో మహాద్ చెరువు పోరాటం అందిరి దృష్టిని ఆకర్షిఇంచిందని అన్నారు. భారతదేశంలో మొదటిగా మానవహక్కుల ఉద్యమం, దళితుల ప్రత్యేక నియోజకవర్గాలు ఉండాలని డిమాండ్ చేశారు, అంబేద్కర్ రాకతో అణచివేతపై దిగువ కులాల పోరాట ఉధ్యమాలు ప్రాంతీయ పరిధిని దాటి జాతీయ స్థాయికి విస్తరించాయని అవి బోధించు, సమీకరించు, పోరాడు అనే నినాదాలతో అందరినీ సంఘటితం చేశాయని అన్నారు. ఐక్యరాజ్య సమితి అంబేద్కర్‌ను ప్రపంచ మేథావిగా గుర్తించిందని అన్నారు. ఆయన జయంతిని ప్రపంచ చెప్పక విజ్ఞాన దినోత్స వంగా ప్రకటించడం మనందరం గర్వించదగిన విషయమని అన్నారు. కానీ ఆయనను ఇప్పటికీ దళిత నాయకుడిగా మాత్రమే సమాజం కీర్తించడం బాధాకరమన్నారు. ఆగ్రకుల ఆధిపత్య పార్టీలకు వ్యతిరేకంగా ఓటు అనే ఆయుధంతో బడుగు, బలహీన వర్గాల రాజ్యాధికార యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాలమహానాడు నాయకులు, దళిత ప్రజా సంఘాల నాయకులు, గంపల శివకుమార్, నమకరం చందు గాంధీ, చెన్నూరి బాలరాజు, వేల్పుల సమ్మక్క, మాజీ ఎంపిటీసీలు బెడికె రమేష్, వావిలాల నర్సింహారావు, సునార్కని శ్యామ్ పాల్గొన్నారు.

# కాటాపురంకు మెరుగైన రోడ్డు సౌకర్యం

**రోడ్డు పనులతో ప్రజలకు మెరుగైన రోడ్డు సౌకర్యం**

**ఈ రోడ్డు అధాన్నంగా ఉండి ప్రజలు ఎంతో ఇబ్బందులు పడేవారు**

**కాటాపురం క్రాస్ నుండి ఊరులోకి ముమ్మరంగా రోడ్డు పనులు**

**కాంగ్రెస్ నాయకుల కృషి .. మంజూరు చేయించిన మంత్రి సీతక్క**

**తాడ్వాయి, డిసెంబర్ 06, ప్రభాతవార్త:** చాలా కాలంగా కాటాపురం రోడ్డు పాడై అధ్వాన్నంగా మారింది. అధికారుల పట్టింపు లేకుండా పోయింది. ప్రజల ఇబ్బందులను ఎ వరూ పట్టించుకోలేదు. ఐదు సంవత్స రాల పాటు కాలం వృథాగా గడిచిపోయింది. ప్రజలు పడే ఇబ్బందులు మాత్రం గాలిలో కలిసిపోయాయి. మండలంలో పెద్ద గ్రామం అయినప్పటికీ ఇప్పుడిప్పుడే అభివృద్ధిలోకి అడుగులు వేస్తుంది. అయినా ఈ గ్రామంలోని రోడ్డు సమస్యపై అటు అధికారులు కానీ, ఇటు ప్రజా ప్రతినిధులుకానీ దృష్టి పెట్టలేదు. అన్ని వర్గాల ప్రజలకు, పశువులకు ఈ రోడ్డు రవాణా మార్గంగా మారింది. ఎట్టకేలకు రోడ్డు సమస్య మంత్రి సీతక్క దృష్టికి వెళ్లింది. మంత్రి సీతక్క ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కాటాపురంకు రోడ్డు మంజూరు చేయించారు. రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించారు. మండలంలోని కాటాపురం క్రాస్ నుండి ఊరులోకి రోడ్డు పనులు పది రోజుల నుండి సాగుతున్నాయి. ఈ పనులను ముమ్మరంగా చేయడంతో కాటాపురం గ్రామానికి జీవకల వచ్చిందని గ్రామస్తులు అంటున్నారు. రోడ్డు పనులను సంంధిత శాఖ అధికారులు వెంబడి ఉండి పర్యవేక్షణ చేస్తున్నారు. అంతే కాకుండా క్వాలిటీ అధికారుల బృంధం కాటాపురంను సందర్శించి రోడ్డు పనులను తనిఖీ చేశారు. కాటాపురం క్రాస్ నుండి పాత బస్టాండ్ వరకు సాగుతున్న పనులను నాలుగు ఏరియాలలో చిప్స్‌ను, ఇసుక, సిమెంట్‌లను మూడు విధాలుగా పరిశీలించారు. పనులు బాగా ఉనాక్నయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, చాలా కాలానికి రోడ్డు వెదల్పు పనులు చేయడం బాగుందని అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా ఈ రోడ్డు ప్రధానమైన రోడ్డు అయినందున సుదీర్ఘకాలంగా ఉండేందుకు రోడ్డు పనులను మన్నికగా చేస్తున్నారు. చాలాకాలానికి రోడ్డు రావడం పట్ల గ్రామాల్లోని ప్రజలు, చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు , ప్రజా ప్రతినిధులు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాటాపురంకు కొత్తగా రోడ్డు మంజూరు కావడం అటే ఆశామాషా కాదని ప్రజలు అన్నారు.

## టీఎన్జీవోస్ భవన నిర్మాణానికి భూమిపూజ

### - శిలాఫలకం ఆవిష్కరించిన మంత్రి సురేఖ

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ మండలం యశ్వంతాపూర్‌లో టీఎన్జీవోస్ నూతన భవన నిర్మాణానికి నిర్వహించిన భూమిపూజ కార్యక్రమానికి అటవీ, పర్యావరణ,



దేవాదాయశాఖ మంత్రి కొండాసురేఖ ముఖ్య అతిథిగా హాజరై భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా శంకుస్థాపనచేసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముందుగా మంత్రి కొండాసురేఖ జనగామకు విచ్చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, అదనపు



కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్ మంత్రికి పూలమొక్కలు అందచేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం భూమిపూజ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్, టీఎన్జీవోస్ చైర్మన్ ఖాజా షరీఫ్, యూనియన్ నాయకులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

### -జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

జనగామ టౌన్, డిసెంబరు6 ప్రభాతవార్త :

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యంతోపాటు మానసిక పరిపక్వతతోపాటు శారీరక ఆరోగ్యం సిద్దిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం ప్రజావిజయోత్సవాల సందర్భంగా జిల్లాకేంద్రంలోని



ధర్మకంచ పరిధిలోని మినీస్టేడియంలో నిర్వహించిన యోగా అండ్ ఫిజికల్ యాక్టివిటీ (శారీరక వ్యాయామం) కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగావల్ల మానసిక పరిపక్వతతోపాటు శారీరక ఆరోగ్యం



సిద్దిస్తుందని తెలిపారు. ఈయోగా అనేది ఒక్కరోజుకే పరిమితం కాదని, సంపూర్ణ ఆరోగ్యానికి ప్రతీ ఒక్కరూ నిత్యం యోగా సాధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీవైఎస్ఓ వెంకట్‌రెడ్డి, డీఏవో రామారావునాయక్, యోగా ఇన్‌స్ట్రక్టర్లు సంగీతా మాధురి, వాకర్స్, స్పోర్ట్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రతను కట్టుదిట్టంగా అమలుచేయాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

జనగామ టౌన్, డిసెంబరు6 ప్రభాతవార్త :

ఈవీఎం గోదాం భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలుచేయాలని పోలీసు సిబ్బందిని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. శుక్రవారం భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో గల ఈవీఎం గోదాంను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పనితీరు, మంటల నియంత్రణ పద్ధతులను పర్యవేక్షించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపీరాం, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీకాంత్, ఇతర ఎన్నికల సిబ్బంది, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు



## ప్రజా ఆరోగ్య రక్షణే ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

దేవరుప్పుల, డిసెంబరు6 ప్రభాతవార్త :

ప్రజా ఆరోగ్యరక్షణే తెలంగాణ ప్రజా ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం దేవరుప్పుల మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో అత్యాధునిక సౌకర్యాలతో రూపొందించిన నూతన అంబులెన్స్ సేవలను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు మరింత చేరువగా ఆరోగ్యసేవలు అందించడానికి సీఎం ప్రత్యేక దృష్టి పెట్టారని, మారుమూల ప్రాంతంలోని ప్రజలకు ఆరోగ్యసేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. అనారోగ్య కారణాల వల్ల చికిత్సపొందిన బాధితులకు సీఎంఆర్ఎఫ్ నుంచి చెక్కులు అందించడం జరుగుతుందన్నారు. ఆపద సమయంలో ఈ ఆంబులెన్స్ దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నల్ల శ్రీరాం, కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల శ్రీరాములు, అండాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూరి పాండుకృష్ణ, కాసారపు ధర్మారెడ్డి, మొలుగూరి రమేష్‌రెడ్డి రాజుల రమేష్, బోనగిరి యాకస్వామి, మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, వరికల రతన్, భాస్కర్‌నాయక్, వైద్య అధికారులు పాల్గొన్నారు.



## అక్రమాలకు పాల్పడ్డ వారికి చర్యలు తప్పవు

### - అడిషనల్ డీఆర్డీవో చంద్రశేఖర్

బచ్చన్నపేట, డిసెంబరు6 ప్రభాతవార్త :

ఉపాధిహామీ పథక నిర్వహణలో అక్రమాలకు పాల్పడ్డ వారికి జరిమానా విధిసాత్మని మరోసారి ఎలాంటి అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని అడిషనల్ డీఆర్డీవో చంద్రశేఖర్ అన్నారు. బచ్చన్నపేట ఎంపీడీవో ప్రాంగణంలో శుక్రవారం ఉపాధిమామీ పథకం 16వ విడత సామాజిక తనిఖీ, ప్రజావేదిక నిర్వహించారు. 26గ్రామాల్లో బృంద



సభ్యులు తనిఖీ చేసిన వివరాలను ప్రజావేదికలో సిబ్బంది వెల్లడించారు. దస్త్రాల నిర్వహణ సక్రమంగా లేదని, మస్టర్లలో అధికారుల సంతకాలు లేకుండానే వేలల్లో బిల్లుల చెల్లింపులు చేశారని ఆడిట్ సిబ్బంది వివరించారు. పలు గ్రామాల్లో కూలీలు ఆదివారం కూడా పనిచేసినట్లు గుర్తించారు. క్షేత్రసహాయకుల నిర్లక్ష్యంతో పలువురికి కూలి అందక నష్టపోయినట్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. మండలంలోని లక్ష్మాపూర్‌లో 8మంది కూలి హైదరాబాద్‌ఉండగా వారు పనిచేసినట్లు బిల్లులు చేశారన్నారు. అలాగే మన్సాన్‌పల్లిలో ఒక్కోకూలి వద్ద వారానికి 200 చొప్పున క్షేత్ర సహాయకులు వసూలు చేశారని దానిని గుర్తించామని వారు తెలిపారు. 26గ్రామపంచాయతీలో సామాజిక తనిఖీ బృందం వారు నిర్వహించిన సామాజిక తనఖీలలో ఉపాధిహామీకి సంబంధించిన 8రిజిష్టర్లలో ఏ ఒక్క గ్రామపంచాయతీకార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ తనిఖీచేయడానికి రికార్డులు ఇవ్వలేదని, ప్రజావేదికలోతనిఖీ బృందం వారు వెల్లడించారు. ముఖ్య ఉపాధిహామీ, గ్రామపంచాయతీకి సంబంధించిన ముఖ్యమైన రికార్డులు తనిఖీ ఎందుకు ఇవ్వలేదని పలుఅనుమానాలు వచ్చాయి. ఏపీవో, ఎంపీడీవో సంతకాలు లేకుండా చెల్లింపులు పలు అనుమానాలు సైతం తావిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో డీవీసీ నాగేశ్వర్‌రావు, ఆడిట్ అధికారులు రాజు, రాజవర్ధన్‌రెడ్డి, తనిఖీ బృందం సభ్యులు దత్తు, అశోక్, మౌనిక, ఏపీవో కృష్ణ పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

దేవరుప్పుల, డిసెంబరు6 ప్రభాతవార్త :

బీఆర్.అంబేద్కర్ అందరివాడని కొడకండ్ల మార్కెట్‌కమిటీ చైర్మన్, దేవరుప్పుల మండలపార్టీ అధ్యక్షులు నల్ల అండాలు శ్రీరాములు అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించి దేశంలోని అన్నివర్గాల వారికి హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి, తోటకూరి పాండుకృష్ణ, మొలుగూరి రమేష్, ఒడపల్లిరవీందర్, రెడ్డిరాజుల రమేష్, బోనగిరి యాకస్వామి, మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, రతన్, భాస్కర్‌నాయక్ పాల్గొన్నారు.

**- యువచైతన్య ఆధ్వర్యంలో..:**

మండలంలోని కామారెడ్డిగూడెంలో యువచైతన్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాక్రమంలో యూత్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూత్ ప్రధాన కార్యదర్శి గుండెరమేష్, ఉపాధ్యక్షుడు చింత పరశురాములు, కోశాధికారి గుండె మహేందర్, సంయుక్తకార్యదర్శి చింత నరేందర్, సభ్యులు చింత శేఖర్, పూర్ణచందర్, అరుణ్‌సాగర్, కొమురయ్య పాల్గొన్నారు.



# డా బి అర్ అంబేద్కర్ ఒక తత్వవేత్త బహుముఖ ప్రాజ్ఞశాలి..

## అంబేద్కర్ 68వ వర్ధంతిలో . మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్....

.ప్రభాతవార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంకు హాజరైన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు వారితోపాటు అంబేద్కర్ వాదులు నాయకులు ఘనంగా వేడుకలకు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడారు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 68వ, వర్ధంతి వేడుకలు అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు అధ్యక్షులు.ఆర్యన్ రాజు ఆధ్వర్యములో సామాజిక కార్యకర్తలు అంబేద్కర్ వాదులు రాజకీయ నాయకులు హాజరై మాట్లాడారు అంబేద్కర్ ఒక రాజ్యాంగ నిర్మాతనే కాదనీ గొప్ప తత్వవేత్త అని బహుముఖ ప్రజ్ఞాశాలి అని చరిత్ర కారుడు ఆయనొక అర్థశాస్త్రవేత్త న్యాయ శాస్త్ర కోవిదుడు చరిత్రకారుడు సామాజిక పరిశోధకుడు సామాజిక తత్వవేత్త అని సామాజిక దర్శనికుడు స్వచ్ఛమైన సంఘసంస్కర్త ప్రముఖ పాత్రికేయుడు రచయిత పండితుడు జ్ఞాని విమర్శకుడు విశ్లేషకుడు అని ఆయనను కొనియాడుతూ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు అంబేద్కర్ 14 ఏప్రిల్ 1891న పుట్టి న ప్రపంచములోనే మేధావిగా గుర్తింపు పొంది, ఈ దేశానికి అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రాసి,బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ 06 డిసెంబర్ 1956 ఆయన వర్ధంతి జయంతిని భారత భారతదేశంలో కాకుండా ప్రపంచ దేశాలు జరుపుకోవడం ఆనంద్ దయకమని వారు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేకల చేరాలు తూముల సదానందం సాతూరి రాజమోళి గొర్రె తామస్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి శనిగరం వెంకటేష్.. గొర్రె మహేందర్ పిన్నింటి డాక్టర్ రమేష్ బాబు పాక రమేష్ వారితోపాటు అంబేద్కర్ సంఘ నాయకులు గంప శ్రీనివాస్ నార్ల గిరి శ్రీనివాస్ చూపక జడ్సన్. సాతూరి వెంకన్న మాదిగ సాతూరి చంద్రమోళి డాక్టర్ స్వామి కడారి రమేష్ మొదలగు అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

*భీమదేవరపల్లి డిసెంబర్ 6 ప్రభాత వార్త:*

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో అంబేద్కర్ వర్ధంతి దళిత నాయకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రోజున ఈ సందర్భంగా దళిత సంఘ నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం వచ్చి 70 ఏళ్ళు గడిచినారు దళిత బిసి వర్గాలు అనుచితకు గురి అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన మహనీయుడని పాలకులు అంబేద్కర్ రచించినరాజ్యాంగాన్ని పాటిస్తే దేశం ప్రపంచంలో అగ్రగామిగా ముందువరుసలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డ్యాగాల సారయ్య కొలుగురి రాజు రేణిగుంట్ల బిక్షపతి మాట్ల వెంకటస్వామి చిట్టెంపల్లి ఐలయ్య ఊస కోయిల ప్రకాష్ మండల సురేందర్ శనిగరం సదానందం చెప్యాలప్రకాష్ ఖండే సుధాకర్ తూముల సదానంద ఐలయ్య కొమ్ముల రవీందర్ అంబాల చక్రపాణి సిద్ధమల్ల రమేష్ గజ్జల రమేష్ బొల్లంపల్లి కాంతారావు వెల్మకంటి దయాకర్ పుల్ల స్వామి తదితర దళిత నాయకులు పాల్గొన్నారు



## టిఆర్ఎస్ కార్యకర్తకు ఇన్సూరెన్స్ చెక్ అందజేత

*భీమదేవరపల్లి డిసెంబర్ 6 ప్రభాతవార్త:*

భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి రెండు లక్షల చెక్కును మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు అందజేశారు. శుక్రవారం రోజున మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ చేతుల మీదుగా ఇటీవల బంగారం గ్రామానికి చెందిన భూనాద్రి లక్ష్మి ప్రమాదవశాత్తు మరణించగా వారి కుటుంబ సభ్యులు వెంకటస్వామికి టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు చేసిన ఇన్సూరెన్స్ రెండు లక్షల చెక్కును అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ మాజీఅధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరం సదానందం దార్నా శ్రీనివాస్ నవాబ్ పాషా సల్పాల తిరుపతి ఎల్తూరి ప్రభాకర్ మాడుగుల అశోక్ ఏదులాపురం సంపత్ ఖండ సుధాకర్ సంజీవ్ వెనుక రాములు బైక్ శీను చక్రపాణి గురు సమ్మయ్య తదితర టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు



# 60 వ డివిజన్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపపాల్గొన్న నగర మేయర్, ఎమ్మెల్యే

*ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్*

బల్దియా పరిధి 60వ డివిజన్ లోని వడ్డేపల్లి ముదిరాజ్ వాడలో 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.1 కోటి 43 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యు పి హెచ్ సి)



నిర్మాణానికి స్థానిక వరంగల్ (పశ్చిమ)శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేసిన నగర మేయర్ గుండు సుధారాణి.. అనంతరం వడ్డేపల్లి విజయ్ పాల్ కాలనీ రోడ్ నేం.3 లో స్మార్ట్ సిటీ నిధులు రూ.5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న సి సి రోడ్డు లు డ్రైన్ ల నిర్మాణానికి పశ్చిమ ఎమ్మెల్యే తో కలిసి నగర మేయర్ శంకుస్థాపన చేసారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ అభినవ్ భాస్కర్, ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ఈ ఈ సంతోష్ బాబు డి ఈ శ్రీకాంత్ పాల్గొన్నారు.






## మైనర్ వాహనాలు నడిపే బాలబాలికల తల్లిదండ్రులకు హెచ్చరిక

### వరంగల్ ట్రాఫిక్ ఏసిపి టి సత్యనారాయణ

*ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్*

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 06/12/2024 శుక్రవారం 08 మంది మైనర్ డ్రైవ్ చేసే వ్యక్తులను గుర్తించి వారిపై జువెనైల్ కోర్టులో చార్జెషీట్స్ ఫైల్ చేయగా అట్టి 08 మంది మైనర్ బాలురను గౌరవ జువెనైల్ మేజిస్ట్రేట్ గారు 01 రోజు బాలల అబ్జర్వేషన్ హోమ్ కి పంపించడం జరిగిందని ఇకపై వాహనాలు నడిపే మైనరర్ల ను పట్టుకొని ఛార్జ్ షీట్ ఫైల్ చేసి కోర్టు ముందు హాజరు పరచడంతో పాటు వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ చేయడం జరిగిందన్నారు. అలాగే లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన (6) మంది వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ అబ్బోజు వెంకటేశం గారు 4500/రూపాయల జరిమాన విధించారు, మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 27 మందిని హాజరు పరుచగా ళి1.కండిమల్ల మురళి ఽ/ౕ కుమారస్వామి వయస్సు.38,వృత్తి. కూలీ, ౡ/ౕ ఖిలా వరంగల్ కు ఒక రోజు సామాజిక సేవ శిక్ష పడగా వరంగల్ తహాశీల్దార్ వద్దకు పంపి మిగతా 26 మందికి 32,300/ రూపాయల జరిమాన విధించారు. హన్మకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 29 మంది మైనర్ డ్రైవ్ చేసే వ్యక్తులను గుర్తించి వారిపై చార్జిషీట్ ఫైల్ చేయగా వారికి1 రోజు బాలల హుమ్ కి పంపడం జరిగింది. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 6 మంది వాహన దారులకు గౌరవ మెజిస్ట్రేట్ శ్రీ కె. రాజశేఖర్ రెడ్డి 5000రూపాయల జరిమానా విధించారు, అంతేకాకుండా డ్రంకెన్ డ్రైవ్ కేసు లో పట్టుబడిన 19 మంది వ్యక్తులను హాజరు పరుచగా ళి1.పల్లకొండ రాజేందర్ ళి2.ముప్పు సుధాకర్ లకు రెండు రోజుల కమ్యూనిటీ సర్వీస్ గురించి హన్మకొండ మున్సిపాలిటీ ఆఫీస్ కు పంపి మిగతా 17 మందికి 20,300 జరిమానా విధించారు, కాజిపేట్ ట్రాఫిక్ పీస్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 15 మందికి 15,000 రూపాయల జరిమాన విధించారు,వరంగల్ ట్రాఫిక్ డివిజన్ పరిధిలోని మూడు పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఈరోజు 37 మంది మైనర్ బాలురకు ఒక రోజు జ్యూవెనల్ హోమ్ కి పంపనైనది, మరియు డ్రంకెన్ డ్రైవ్ కేస్ లో పట్టుబడిన 59 మందికి 63,600 జరిమానా విధించడం పాటు లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన 12 మంది వహణదారులను 9,500రూపాయల జరిమాన విధించడం జరిగిందని ఏసిపి తెలిపారు

## అంబేద్కర్ కు నివాళులర్పించిన మంత్రి ..కలెక్టర్

### పడమర కోట లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల సమర్పణ

*ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్*

భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డా.బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని 38వ డివిజన్ పడమర కోటలో గల డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ బైర బోయిన ఉమ దామోదర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్.అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

రఘునాథపల్లి, డిసెంబరు6 ప్రభాతవార్త : బీఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆ మహనీయుని విగ్రహానికి జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, సామాజిక అసమానతలు రూపుమాపేందుకు



తన జీవితాంతం పోరాడారన్నారు. దేశానికి విస్తృత రాజ్యాంగం అందించడానికి చేసిన కృషి మరువలేనిదని, అంబేద్కర్ స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రజాప్రభుత్వం పనిచేస్తుందని, మహనీయుని ఆశయాలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి.బాషుమియా, కాంగ్రెస్‌నాయకులు మేకల నరేందర్, శ్రవణ్‌కుమార్, కడారి చిన్న నాగేష్, నీలం వాసు పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ఫర్టిలైజర్ షాప్‌ను ప్రారంభించిన పల్లా సుందర్ రాంరెడ్డి

దేవరుప్పుల, డిసెంబరు6 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో జోగు అనిత సోమరాజు దంపతుల నిర్వహణలో శుక్రవారం ఏర్పాటు చేసిన నూతన శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి బీఆర్ఎస్‌పార్టీ జిల్లా నాయకులు పల్లాసుందర్‌రాంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనతనాలు ఎరువులను అందించి రైతుల మన్ననలు పొంది ఆర్థికంగా ఎదగాలని అనిత సోమరాజు దంపతులకు సూచించి అభినందించారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు మేకపోతుల నరసింహ, మాజీ సర్పంచ్ గోపాల్దాస్, మల్లేశ్ యాదగిరి, రాములు, ఎల్లప్ప, బుచ్చిరెడ్డి, మల్లారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

బచ్చన్నపేట, డిసెంబరు6 ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బచ్చన్నపేట మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం నుంచి ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి ప్రపంచ మేధావి డా.బీఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు

బచ్చన్నపేట, డిసెంబరు6 ప్రభాతవార్త :



బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులతోకాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కక్ష సాధింపు చేస్తుందని పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్ మండిపడ్డారు. మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, అక్రమ అరెస్టులకు నిరసనగా హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై నిర్వహించే నిరసన కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు గంధమల్ల నరేందర్, కేసిరెడ్డినడపల్లి మాజీ ఎంపీటీసీ కర్నాల వేణుగోపాల్, మండల నాయకులు వడ్డేపల్లి యాకంరెడ్డి, సోషల్ మీడియా బచ్చన్నపేట టౌన్ ఇన్‌చార్జి కర్రె సురేష్, దేవరకొండ క్రాంతికుమార్, నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు.

## హరీష్‌ను సన్మానించిన సాల్వాపూర్ కాంగ్రెస్ నాయకులు

బచ్చన్నపేట, డిసెంబరు6 ప్రభాతవార్త :



కాంగ్రెస్‌పార్టీ యూత్ మండల అధ్యక్షుడుగా ఎద్దు హరీష్ ఎన్నికైన సందర్భంగా సాల్వాపూర్ గ్రామానికి చెందిన పార్టీ నాయకులు హరీష్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, జంగిటి విద్యానాథ్, సీనియర్‌నాయకులు మాజీసర్పంచ్ హరిబాబు, గ్రామశాఖ అధ్యక్షుడు బత్తిని వెంకటేష్, యూత్ అధ్యక్షుడు గీస సతీష్, కొత్తజ్ బాలచారి, గర్నపల్లి ఆంజనేయులు, తిగులహరి, కుక్కల ఐలయ్య, కీసర ప్రవీణ్, కీసర భిక్షపతి, పుల్లే నాగరాజు, మాచర్ల నర్సింగరావు, చెక్కలస్వామి, బోయిని కృష్ణ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ ప్రజాపాలన విజయోత్సవాలు

తరిగొప్పుల, డిసెంబరు6 ప్రభాతవార్త :



కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరిగౌడ్ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమం మండలకేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశానుసారం విజయోత్సవ సంబరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను కొనియాడుతూ రాబోయే కాలంలో పార్టీ మరింత బలోపేతం చేసేందుకు ప్రతిఒక్కనాయకుడు, కార్యకర్త కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీగ్రామ శాఖ అధ్యక్షులు సీనియర్‌నాయకులు అభిమాన కార్యకర్తలు రైతుసంఘ నాయకులు పాల్గొన్నారు.

-ప్రజాపాలన విజయోత్సవాల క్రీడాపోటీలు..: తరిగొప్పుల గ్రామ పరిధిలోగల యువతియువకులకు ఆటల పోటీలు స్థానికప్రభుత్వ బాలుర పాఠశాలలో శని, ఆదివారాలు క్రీడాపోటీలు నిర్వహించబడునని పంచాయతీ కార్యదర్శి బండి భాగ్యలక్ష్మీ తెలిపారు. ఆసక్తిగల యువకులు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్‌పోటీలలో పాల్గొనదలచిన అభ్యర్థులు తరిగొప్పుల జీపీకి ఉదయం 9.30గంటలకువచ్చిన పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు.

## అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

దేవరుప్పుల, డిసెంబరు6 ప్రభాతవార్త :



బీఆర్.అంబేద్కర్ అందరివాడని కొడకండ్ల మార్కెట్‌కమిటీ చైర్మన్, దేవరుప్పుల మండలపార్టీ అధ్యక్షులు నల్ల అండాలు శ్రీరాములు అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించి దేశంలోని అన్నివర్గాల వారికి హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. పార్టీ సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి, తోటకూరి పాండుకృష్ణ, మొలుగూరి రమేష్, ఒడపల్లిరవీందర్, రెడ్డిరాజుల రమేష్, బోనగిరి యాకస్వామి, మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, రతన్, భాస్కర్‌నాయక్ పాల్గొన్నారు.

– యువచైతన్య ఆధ్వర్యంలో..: మండలంలోని కామారెడ్డిగూడెంలో యువచైతన్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాక్రమంలో యూత్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యూత్ ప్రధాన కార్యదర్శి గుండెరమేష్, ఉపాధ్యక్షుడు చింత పరశురాములు, కోశాధికారి గుండె మహేందర్, సంయుక్తకార్యదర్శి చింత నరేందర్, సభ్యులు చింత శేఖర్, పూర్ణచందర్, అరుణ్‌సాగర్, కొమురయ్య పాల్గొన్నారు.

## గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి

డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి

నర్సంపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త




గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ గ్యారెంటీల గారడీని,6 అబద్దాలు,66మోసాలు,420 హామీలను ఎండగడుతూ కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలు ప్రజలను తెలిసేలా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి ఆదేశానుసారం బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ సూచన మేరకు యాత్ర ప్రాముఖ్ కట్ల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గంలో దుగ్గొండి మండల గిర్నిబావి నుండి వయా దుగ్గొండి మండల కేంద్రం,నల్లబెల్లి మండల కేంద్రం మీదుగా నర్సంపేట పట్టణం వరకు నిర్వహించిన బైక్ ర్యాలీ మరియు నర్సంపేట నియోజకవర్గంలోని నర్సంపేట పట్టణ కేంద్రంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ముఖ్య అతిథులుగా బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి పాల్గొని విజయవంతం చేశారు.నర్సంపేట పట్టణం అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో వారు మాట్లాడుతూ కేవలం ఎన్నికల్లో గెలవడం కోసం మోసపూరిత ఆచరణ సాధ్యం కాని అనేక హామీలు ఇచ్చి గెలిచిన కాంగ్రెస్ పార్టీకి గుర్తు చేసేలా బిజెపి పార్టీ చేసిందని,వందల కొద్ది హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కేవలం ఆరు హామీల మాట జపిస్తుందని,ఆరు హామీలు కాదు ఇచ్చింది 420 హామీలు అంటూ కాంగ్రెస్ పార్టీ అనుకోకుండా ఇచ్చిందో లేదా తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు నిర్ణయించి ముందే డిసైడ్ అయిందో తెలవదు కానీ మోసానికి మారుపేరుగా నిలిచే 420నంబర్ తీరుగా హామీలు ఉన్నాయన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసేలా కార్యక్రమాలు ప్రారంభించాలని కేవలం సాగదీసే ప్రక్రియలకు పాల్పడకుండా మాటకు కట్టుబడి ఉండి హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.కేవలం 420 హామీలు ఇచ్చి నర్సంపేట ప్రజలను మోసం చేస్తామంటే కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు గుర్తు చేస్తూ కాంగ్రెస్ పార్టీపైన ఒత్తిడి తీసుకొస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, నర్సంపేట నియోజకవర్గ కాంటెస్ట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, జిల్లా ఉపాధ్యక్షుడు రేసు శ్రీనివాస్, యాత్ర ప్రాముఖ్ తడక వినయ్, జిల్లా కార్యదర్శి తడుక అశోక్, జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు బానోతు వీరన్న, జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మాఫియా ముఠాగా ప్రవర్తిస్తున్న నర్సంపేట పోలీసులు

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**



*నర్సంపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

నర్సంపేట పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తూ మాఫియా ముఠాగా తయారై తమ హద్దులు దాటుతున్నారని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సర్కారు అవినీతి మయంగా మారిందని పోస్టింగులకు డబ్బుల మూటలు తీసుకుంటూ అస్తవ్యస్థ పాలన చేస్తున్నారని అదేవిధంగా నర్సంపేటలో కూడా అన్ని ప్రభుత్వ శాఖలు నిద్రావస్థలో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ తప్పుడు విధానాలను వ్యతిరేకిస్తే తప్పుడు కేసులు పెడుతున్నారని అన్నారు. కనీసం అంబేద్కర్ విగ్రహానికి నివాళ్లర్పించే స్వేచ్ఛ కూడా హైదరాబాద్‌లో లేకపోవడం విడ్డూరమన్నారు. గ్రామాలలో సైతం పోలీసుల అరాచకాలు పెరిగిపోయాయని నర్సంపేట పోలీసుల అరాచకాల పట్ల జిల్లా పోలీస్ అధికారికి వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేశామని అయినప్పటికి స్పందన లేదన్నారు. గురువారం పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు రాస్తారోకో చేస్తే అరెస్టు చేసి అక్రమ కేసులు బనాయించి రాత్రి వేళ జైలుకు పంపారన్నారు. టిఆర్ఎస్ నాయకులు నామాల సత్యనారాయణకు అక్రమ కేసులో ఏ-వన్‌గా చిత్రీకరించడం చూస్తే న్యాయవాదులే నవ్వుకుంటున్నారన్నారు. స్టేషన్ బేయిల్ ఇవ్వాల్సి ఉండగా కావాలని జైలుకు పంపడం అన్యాయమన్నారు. పోలీసులు అనుసరిస్తున్న విధానాలపై లీగల్‌గా పోరాడుతామని పోలీసులు తమ పరిధిని దాటి వ్యవహరిస్తున్నారని వారిపై కచ్చితంగా ప్రతికారం తీర్చుకుంటామన్నారు. రాష్ట్రంలో విజయోత్సవాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకులను టార్గెట్‌గా చేసి అక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, నాయకులు రాయిడి రవీందర్‌రెడ్డి, మునిగాల వెంకట్‌రెడ్డి, లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, నాగిశెట్టి ప్రసాద్, గోనె యువరాజు, ఈర్ల నర్సింహరాములు, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీల్లో సత్తా చాటిన ఉప్పరపల్లి విద్యార్థిని

**-మంత్రి చేతుల మీదుగా సత్కారం**



*చెన్నారావుపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని మరోసారి ప్రతిభ చాటుకుంది. ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా జిల్లా విద్యాశాఖ నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పాఠశాల 9వ తరగతి విద్యార్థిని రెడ్డబోయిన కీర్తన జిల్లాస్థాయి తృతీయ స్థానంలో నిలిచింది. ప్రజాపాలన విజయోత్సవం సందర్భంగా నిర్వహించిన మండల స్థాయి సీనియర్ విభాగంలో మండలస్థాయిలో సైతం ప్రథమ స్థానంలో నిలిచిందని హెచ్ఎం తేజావత్ జయ తెలిపారు. కాగా వరంగల్ ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో కీర్తన మరోసారి తన ఉపన్యాసంతో ఆకట్టుకున్నారు. అనంతరం రాష్ట్రమంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్ సత్యశారద దేవి చేతుల మీదుగా ప్రశంస పత్రం మెమోంటో అందుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన కీర్తనను గైడ్ టీచర్లు పిన్నింటి బాలాజీ రావు, గజవెల్లి సుందర్‌లను మంత్రితో పాటు జిల్లా కలెక్టర్, డిఈఓ జ్ఞానేశ్వర్, జిసిడిఓ కొల్లూరి ఫ్లోరెన్స్, ఏఎంఓ ఉండ్రాతి సుజన్ తేజ, సిఎంఓ కె.సుభాష్, జిల్లా విద్యాశాఖ ఎంఐఎస్ అండ్ ప్లానింగ్ అధికారి టి.విజయకుమార్, డిసిఇబి జిల్లా కార్యదర్శి గారె కృష్ణమూర్తి, వరంగల్ తహసీల్దార్ నాగేశ్వరరావు, డిపిఆర్ఓ, ఇతర జిల్లా ఉన్నతాధికారులు అభినందించారు.

## నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## టిడిఎఫ్ జిల్లా కన్వీనర్‌గా జన్ను అజయ్

*నల్లబెల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త*



తెలంగాణ దళిత ఫెడరేషన్(టిడిఎఫ్) వరంగల్ జిల్లా కన్వీనర్‌గా జన్ను అజయ్ నియామకమైనట్లు వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి కుక్కముడి అశోక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నర్సంపేట నియోజకవర్గానికి చెందిన జన్ను అజయ్‌కి వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి వ్యవస్థాపక అధ్యక్షులు దబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## చింతచెట్టు కొమ్మ పడి వ్యక్తి మృతి

*దుగ్గొండి, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

చింతచెట్టు కొమ్మ కొస్తుండగా మీదపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని ముద్దునూరు గ్రామంలో శుక్రవారం జరిగింది. మృతుడి కుమారుడు కన్నం కుమార్ పోలీసుల ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన కన్నం జంపయ్య(55) అనే వ్యక్తి మృతి చెందాడు. ఇదే గ్రామానికి చెందిన బండి సారయ్య తన చింతచెట్టు కోయించుకోవడానికి కన్నం జంపయ్యను కూలీకి రమ్మని అని అన్నారు. చింతచెట్టు పైకి ఎక్కి యంత్రంతో కొమ్మను కొస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టు కొమ్మ విరిగి ఛాతి మీద పడడంతో అక్కడికక్కడి మృతి చెందారన్నారు. మృతుడి కుమారుడు స్థానిక పోలీసుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు పంచానామా జరిపి కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారన్నారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

*నర్సంపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాత, దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న అవార్డు గ్రహీత డా.బిఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకుని శుక్రవారం నర్సంపేట అంబేద్కర్ సెంటర్‌లోని ఆయన విగ్రహానికి నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికవేత్త, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్రధారి, అంటరానితనంపై అలుపెరగని పోరు చేసిన భారతరత్న డా.బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తి మరువలేనిదని కొనియాడారు. వారు చేసిన వారు ఇచ్చిన రాజ్యాంగ పరిధిలో మానవాళి నడుస్తుందని, వారి ద్వారా ప్రపంచంలోని దేశాలలో భారతదేశం అభివృద్ధి పథంలో పరిగెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, పట్టణ అధ్యక్షులు, జిల్లా నాయకులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ ఎంపీటీసీలు, పట్టణ మండల పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**-కాంగ్రెస్ ఆధ్వర్యంలో...**

కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పెండెం రామానంద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు,



పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

**-తెలంగాణ జనసమితి ఆధ్వర్యంలో....**

పట్టణంలో అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసమితి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్, గుంటి రామచందర్ సోల్తి సాయికుమార్ మహబూబ్‌అలీ, మహ్మద్ సందడి మహమ్మద్ సుమాన్, బాబా, మహమ్మద్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు. సీపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఈసంపెల్లి బాబు, పట్టణ కమిటి సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, ఇప్ప సతీష్, కలకోట అనిల్, ఎండి ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

**-నల్లబెల్లిలో....**

భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో వివిధ సంఘాలు వివిధ పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి పలువురు వక్తలు గుర్తు చేశారు. మండల కేంద్రంలోని బస్టాండు కూడలిలో గల అంబేద్కర్ విగ్రహానికి అన్ని పార్టీల ఆధ్వర్యంలో బీసీ దళిత సంఘాల ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు నిర్వహించి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీలు, సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**-చెన్నారావుపేటలో....**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. 68వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ మోహన్ కాంత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే ఐకెపి కార్యాలయం వద్ద ఎంపీఓ శ్రీధర్ రాజు ఏపీఓ అరుణ అంబేద్కర్ యువజన సంఘం మండల వైస్ ప్రెసిడెంట్ మాణిక్యం కట్టయ్యల ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ కట్టస్వామి, సీసీలు మంజుల, సుజాత, శ్రీలత, ఉమా, మోహన్, సంధ్య, బ్యాంకు ఉపాధి హామీ ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**-దుగ్గొండిలో...**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు మామునూరి శ్రీధర్ అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలగాని రవి, సుమన్, ప్రవీణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

# అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే

## 15 కోట్లతో నిర్మిస్తున్న డబుల్ రోడ్డుకు శంకుస్థాపన

ప్రభాతవార్త, రేగొండ :

భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గణపురం మండలం బుద్ధారం నుండి రేగొండ మండలం బాగిర్తిపేట ఎక్స్ రోడ్ వరకు రూపాయలు 15 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం సాయంత్రం మండలంలోని బాగిర్తిపేట ఎక్స్ రోడ్ వద్ద భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ మరో 50 కోట్లతో రోడ్డు భవనాల శాఖ మంత్రి రెడ్డి వెంకట్ రెడ్డి తో త్వరలోనే శంకుస్థాపన చేపిస్తానని అన్నారు. ఇప్పటికే నిధులు మంజూరై టెండర్లు పూర్తయ్యాయని తెలిపారు. సంవత్సరం పూర్తవుతున్న సందర్భంలో ఆర్ అండ్ బి నుండి



60 కోట్లు , పంచాయతీరాజ్ నుండి 100 కోట్లు, అదేవిధంగా 145 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్స్, హాస్టల్స్, ఇండస్ట్రియల్ పార్క్, 203 పోస్టులు భూపాల్ పల్లి హాస్పిటల్ లో నియామకం, గోరుకొత్తపల్లి, టేకుమట్ల మండలాలలో 6 కోట్ల, 20 లక్షల తో మండల పరిషత్, తాసిల్దార్ కార్యాలయాల నిర్మాణాలు, గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణానికి 38 కోట్లు, కమ్యూనిటీ హాల్స్, డ్రైనేజీ పనుల కోసం పది కోట్లు, 10 కోట్ల రూపాయలతో గురుకులాల నిర్మాణాలు, 10 కోట్లతో స్కూల్స్, బిల్డింగ్స్ నిర్మాణాలు చేపడుతున్నాం అని అన్నారు. ఈ రకంగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానని అన్నా రు ఎందరో ఎమ్మెల్యేలు, ప్రభుత్వాలు చేయని పనులు చేస్తున్నానని తెలిపారు. వేల సంవత్సరాల నుంచి వెలసిన దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నానని అన్నారు. కొడవటంచ ఆలయానికి 14 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. నాపాక దేవాలయం, కోట గుళ్ళు, బుగులోని జాతర, మైలారం గుహల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించారని అన్నారు. పాండవుల గుట్ట అభివృద్ధికి పది కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఎన్నడు చేయని విధంగా నిధులు కేటాయింపు చేసి పనులు చేపిస్తున్నారని తెలిపారు. శాశ్వత అభివృద్ధికి కృషి చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్వేతా రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, జిల్లా నాయకులు పున్నం రవి, నాయకులు మేకల బిక్షపతి, పట్టెం శంకర్, నీరటి భద్రయ్య, దండ బోయిన రమేష్, జంగేటి సుధాకర్, గంట్ల రమణారెడ్డి, ఒడెల మల్లయ్య, యువజన సంఘం మండల అధ్యక్షులు కోయిల క్రాంతి, నాయకులు దుగ్యాల స్వామి, బొజ్జం ప్రవీణ్, చల్ల రవీందర్ రెడ్డి, బానోతు రవీందర్, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల్లో అసంతృప్తి లేదని నిరూపించుకునే ప్రయత్నం చేస్తున్నారు

-ప్రజలకు ఏంచేశారని విజయోత్సవాలు

-కాళేశ్వరం నిర్వాసితులకు ఎక్కువ పరిహారంలో మాట మార్చారు..

-బిఆర్ఎస్ యుద్ధం చేస్తేనే రైతుల భరోసా ఇస్తామంటున్నారు

-సన్న వడ్లకే కాదు..అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలే

-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

కాటారం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

ఏడాది కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న అసంతృప్తిని లేదని నిరూపించుకునేందుకు పాలకులు అనేక ప్రయాత్నాలు చేస్తున్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రజావంచన దినాల్లో భాగంగా శుక్రవారం కాటారం మండలకేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి



సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిరసన కార్యక్రమం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేశ్తో కలిసి నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి నెలకొందని, ఓవైపు ప్రజలు తిరగబడుతుంటే ప్రజల్లో తమపై విశ్వాసం ఉందని చాటిచెప్పుకునేలా సబలు నిర్వహిస్తూ జనాలను తరలిస్తున్నారని విమర్శించారు. ఆరు గ్యారంటీల్లో మహిళలను, రైతులను, నిరుపేదలను మోసం చేసినట్లే విద్యార్థులను, యువతను దగా చేశారని అసహనం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద భూములు కోల్పయిన నిర్వాసితులకు కేసిఆర్ ప్రభుత్వం సరైన పరిహారం ఇవ్వలేదని, తాము అధికారంలోకి వస్తే ఎక్కువ పరిహారం ఇప్పిస్తామని చెప్పి మర్చిపోయారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, రౌడీలుగా చిత్రీకరించడం అలవాటుగా మారిందని, అలాంటి కేసులను భయపడేది లేదన్నారు. సన్న రకం వడ్లకే బోనసన ప్రకటించిన ప్రభుత్వం మిగతా పంటలు సాగుచేసే వారు రైతులు కారా అని ప్రశ్నించారు. నయావంచనా ప్రభుత్వంపై పోరాటం చేసి మెడలు వంచాలని, లగచర్ల, నిర్మల్ తరహాలో ప్రజలు తిరుగుబాటు తప్పదని పుట్ట మధూకర్ స్పష్టం చేశారు. వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు రామిళ్ల కిరణ్, మండల ఉపాధ్యక్షులు ఊర వెంకటేశ్వర రావు, మండల లక్ష్మారెడ్డి, పంతకాని సడవలి, శ్రీలక్ష్మీ చౌదరి, గాలి సదువలి, మమత, నాగమణి, జక్కు శ్రావణ్, వంగల రాజేంద్రచారి, ఉప్పు సంతోష్, గుండ్లపల్లి అశోక్, చకినాల ప్రశాంత్, కాటారపు రాజమౌళి, కొండపర్తి రవి, గద్దం చంద్రయ్య, పోడేటి లింగయ్య, తూటి మనోహర్, వంశీ, తుంబర్ల రమణ, బోడ తిరుపతి, మేడిగడ్డ దుర్గారావు, చీమల వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

## ధర్మసమాజ్ పార్టీ జిల్లా కోశాధికారి నాగరాజు

చిట్యాల, డిసెంబర్ 6 ప్రభాతవార్త:

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, ధర్మసమాజ్ పార్టీ జిల్లా కోశాధికారి శీల పాక నాగరాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు



వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని, ఆశయాలను కొనసాగించడం అంటే భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఓటు హక్కు ద్వారా రాజకీయ యుద్ధం చేయడమే అని ఉన్నారు. రాజకీయ యుద్ధాన్ని తెలంగాణ రాష్ట్రంలో ధర్మ సమాజ్ పార్టీ ప్రస్తాపక అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజు మాత్రమే కొనసాగిస్తారని స్పష్టం చేశారు. మండల ఉపాధ్యక్షుడు పుల్ల అశోక్, ప్రధాన కార్యదర్శి నేరెళ్ల రమేష్, కోశాధికారి రత్న రమేష్, కార్యదర్శి మట్టవాడ కుమార్, నాయకులు చిలుముల శశి కుమార్ , చిలుముల కృష్ణ, పాల్ చరణ్, బంజర్ల ఉదయ్, చిలుముల వంశీ, వాసాల విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ కోసం మహిళా రైతు ఎదురుచూపు

## వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం మహిళా రైతుకు శాపం

## రూ 38 వేల రుణం.. మాఫీ కానీ వైనం.

చిట్యాల, డిసెంబర్ 6 ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన క్యాతం భాగ్య మ్మ అనే మహిళా రైతు రుణమాఫీ కోసం ఏడాదికాలంగా ఎదురుచూస్తోంది. బ్యాంకు నుండి పొందిన రూ 38 వేల రుణం మాఫీ కాకపోవడం పట్ల విస్మయానికి గురవుతుంది. రూ లక్ష, రెండు లక్షల వరకు ప్రభుత్వం రుణమాఫీ చేసినప్పటికీ మహిళా బ్యాంకు నుండి పొందిన పంట రుణం మాఫీ కాకపోవడానికి వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యమేనని ఆరోపిస్తుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన క్యాతం భాగ్యమ్మకు 28 గుంటల వ్యవసాయ భూమి ఉంది. గత ప్రభుత్వం అందించిన పట్టేదారు పాసుపుస్తకం ఉంది. పంట రుణాన్ని రెన్యువల్ చేసినప్పటికీ తనకు రుణమాఫీ కాలేదని మహిళా రైతు భాగ్యమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. పలుమార్లు వ్యవసాయ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసినప్పటికీ ఫలితం లేదని పేర్కొ ంది. ఇప్పటికైనా జిల్లా మండల అధికారులు, బ్యాంకు అధికారులు తన సమస్యను పరిష్కరించి, తనకు రుణమాఫీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని వేడుకుంటుంది.

# సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహానేత అంబేద్కర్

## ఏవైఎస్ రాష్ట్ర నాయకుడు పుల్ల మల్లయ్య

చిట్యాల, డిసెంబర్ 6 ప్రభాతవార్త :



అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం తపించిన మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఏ వైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య అన్నారు. మండల కేంద్రంలో ఏ వై ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్, ఏ వై ఎస్ జిల్లా మండల నాయకులు దొడ్డి కిష్టయ్య, గడ్డం కొమురయ్య, కామెడీ రత్నాకర్ రెడ్డి, కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి, గుమ్మడి సత్యనారాయణ, బుర్ర లక్ష్మణ్ గౌడ్ ,బొట్ల ఆనందం, గురుకుంట్ల కిరణ్, బుర్రపు తిరుపతి, కనకం తిరుపతి, దాసారపు నరేష్, పాముకుంట్ల చందర్, నేరెళ్ల సమ్మయ్య, సురేష్ వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి కేంద్రాన్ని సందర్శించిన సంక్షేమ అధికారి

చిట్యాల, డిసెంబర్ 6 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని అంగన్ వాడి కేంద్రాన్ని సంక్షేమ అధికారి చిన్నయ్య శుక్రవారం సందర్శించారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పౌష్టికాహారం విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. అనంతరం చిన్నారులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. ఆయన వెంట సూపర్వైజర్ జయసుధ, టీచర్ భాగ్యలక్ష్మి, ఆయా పద్మ ఉన్నారు.

## ప్రపంచ మేధావి అంబేద్కర్

### -ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

మహబూబాబాద్,డిసెంబర్6,(ప్రభాతవార్త):



భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి స దర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ జీవనగాథలో వ్యక్తిత్వ నిర్మాణ శిల్పం ఉందన్నారు. ఈ రోజు అంబేద్కర్‌ను ప్రపంచమంతా స్మరించుకుంటుందని కొనియాడారు. భారతదేశంలో వచ్చిన రాజకీయ పరిమాణాలపై అంబేద్కర్ ముద్ర బలంగా ఉందన్నారు. రాజ్యాంగ రూపకల్పనలో లౌకిక, సామ్యవాద, ప్రజాస్వామ్య భావాలను బౌద్ధ, తాత్వాక దృక్పథంతో మేళవించారని కొనియాడారు. వారి ఆశయసాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు.

## టిడిపి పార్టీ సభ్యత్వాల నమోదు

మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్6,(ప్రభాతవార్త):



తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు టిడిపి పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రామచందర్‌రావు తెలిపారు. శుక్రవారం మండలంలోని నడివాడ గ్రామంలో పార్టీ కార్యకర్తల నుండి సభ్యత్వ నమోదు చేయించారు. పలువురు గ్రామస్తులు పాల్గొని టిడిపి పార్టీ సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి అడహక్ కమిటీ సభ్యులు ప్రేమ్‌చంద్‌వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్6,(ప్రభాతవార్త):



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బిసి రాజ్యాధికార రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే వారసుడు అన్నారు. ఓటుహక్కు ద్వారా విద్య, వైద్యం, ఆర్థిక, సాంఘిక, రాజకీయ హక్కులను సాధించుకోవచ్చని చాటిచెప్పిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమితి జిల్లా అధ్యక్షుడు గండి వీరేందర్‌గౌడ్, తెలంగాణ గౌడసంఘం జిల్లా అధ్యక్షుడు జెర్రిపోతుల వెంకన్నగౌడ్, మారబోయిన వీరన్న, సామకూరి కృష్ణయ్యగౌడ్, పమ్మి ప్రతాప్, బిసి నాయకులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

మహబూబాబాద్ రూరల్,డిసెంబర్6,(ప్రభాతవార్త):

సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట జెఏసి అధ్యక్షుడు మహంకాళి వీరన్న అధ్వర్యంలో రిలే నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎస్ఏ ఉద్యోగులు ఆర్ట్, క్రాఫ్ట్, పీఈటిలుగా మండలస్థాయిలో సిఆర్‌పిలు, ఎమ్ఐఎస్ కోఆర్డినేటర్లు, మెసెంజర్లు, ఐఆర్‌పిలు, సిసిఓలు, డిఎంఎల్టిలు, కంప్యూటర్ ఆపరేటర్లుగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వీరిని తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని, పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మాకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాక్ ఉపాధ్యక్షులు ఖాదర్, వి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా

బయ్యారం,డిసెంబర్6,(ప్రభాతవార్త):



గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టులు చేయడం సిగ్గుచేటని బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు సంపత్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావును రాజకీయంగా ఎదుర్కొనలేక సిఎం రేవంత్‌రెడ్డి కక్షపూరిత రాజకీయలకు తెరలేపారని మండిపడ్డారు. ప్రజావ్యతిరేక విధానాలపై హరీశ్‌రావు ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నిస్తే వారిని అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేనియెడల ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రేక యాకన్న, కీర్తి, ఉదయ్, గణేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

బయ్యారం,డిసెంబర్6,(ప్రభాతవార్త):



బయ్యారం మండల దళిత సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బయ్యారం సింగిల్‌విండో చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుల బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని కొనియాడారు. నేడు సమాజంలో అంటరానితనం, అసమానతలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు కలసి జీవిస్తున్నారంటే అంబేద్కర్ చలవే అన్నారు. దేశంలోని కొన్ని వర్గాలకు స్వేచ్ఛ, సమానత్వం లేక వివక్షకు గురవుతుంటే వారి పక్షాన గొంతెత్తి ఎన్నో సామాజిక ఉద్యమాలు చేపట్టి సమాజంలో ప్రజలందరు సమానమనే విధంగా సమాజ రూపురేఖలను మార్చిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, నాగమ్మ నర్సయ్య, రేణుక లక్ష్మణ్, ఉపేందర్, కృష్ణ, శ్రీనివాస్, రవి, గణేష్, బాలరాజు, సుధాకర్, రాజేష్, నవీన్, రాజశేఖర్, అలెగ్జాండర్, నాగరాజు, ప్రశాంత్, రఘు, సురేష్, నాగరాజు, రాకేష్, సంపత్, రవి, వెంకటపతి, శ్రీను, సురేష్, శ్రీధర్, వీరస్వామి, గోపి, వినయ్‌బాబు, భవాని, ఇద్దమ్మ, తిరుపమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి

మరిపెడ,డిసెంబర్6,(ప్రభాతవార్త):

అంగవైకల్యం గల యువతీ యువకులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లి అందరితో సమానంగా ఉన్నత స్థాయికి ఎదగాలని మండల విద్యాశాఖ అధికారి గాదె అనితాదేవి అన్నారు. శుక్రవారం మండల వనరుల కేంద్రంలో స్పెషల్ ఎడ్యుకేటర్స్ శ్రీవేణి, చంద్రశేఖర్, సుజాతల ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు, వారి తల్లిదండ్రులకు నిర్వహించిన కౌన్సిలింగ్‌లో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు తల్లిదండ్రులు, తోబుట్టువులు, సహచరులు, బంధువులు అండగా నిలువాలన్నారు. సమాజం వారికి వెన్నుదన్నుగా ఉండి వారిలో ఉన్న ప్రత్యేక సామర్థ్యాలను గుర్తించి ఆ దిశగా వారిని ప్రోత్సహించాలని కోరారు. కొంతమంది పల్లలకు తిరుపతిలోని రుయా, బర్డ్ ఆసుపత్రిలో చికిత్స అనంతరం వారి శారీరక సామర్థం మెరగైందన్నారు. అనంతరం విద్యార్థులకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సీతరాంపురం ప్రధానోపాద్యాయులు రామచంద్రు, విద్యార్థులు ధనుష్, లక్ష్మణ్, శిరీష, పావని, నవీన్, గౌతమ్, దీకిత, రక్షిత, చిన్ని, పింకి, నరేష్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## సంద్ర ఉపేందర్ కుటుంబానికి టిపిటిఎఫ్ ఆర్థికసాయం

బయ్యారం,డిసెంబర్6,(ప్రభాతవార్త):



ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మరణించిన ఉపాధ్యాయుడు సంద్ర ఉపేందర్ సంతాప సభను టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో గంధంపల్లిలోని వారి నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు రూ.లక్షా 50వేలు ఆర్థికసాయం అందజేశారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్, ప్రధాన కార్యదర్శి పి.విష్ణువర్ధన్ రెడ్డిలు మాట్లాడుతూ దురదృష్టవశాత్తు రోడ్డుప్రమాదంలో మరణించిన సంద్ర ఉపేందర్ రావు కుటుంబానికి టిపిటిఎఫ్ అండగా ఉంటుందన్నారు. ఇటీవల డిఎస్సిలో ఉద్యోగం సాధించి నెల జీతం కూడా తీసుకోకుండా మరణించడం బాధాకరం అన్నారు. కారుణ్య నియామకం కింద ఉపేందర్ భార్యకు ఉద్యోగం ఇప్పించడం, ఫ్యామిలీ పెన్షన్ మంజూరు అన్ని రకాల ప్రయోజనాలు ఆ కుటుంబానికి అందించే వరకు టిపిటిఎఫ్ కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, మల్లెల సాంబయ్య, రాచకొండ ఉపేందర్, కిషన్, బావ్‌సింగ్, యాదగిరి, బాలాజీ, వీరస్వామి వివిధ మండలాల సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

## ఆదర్శమూర్తి అంబేద్కర్

మరిపెడ,డిసెంబర్6,(ప్రభాతవార్త):



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచానికి ఆదర్శమూర్తిగా నిలిచారని అంబేద్కర్ యూత్ సభ్యులు తెలిపారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ దళితులకే కాకుండా సబ్బండ వర్గాలకు ఆదర్శం అని గుర్తుచేశారు. అంబేద్కర్ ఆశయసాధనలో యువత ముందుకు వెళుతూ వారి ఆశయాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు వెంకటేష్, ఎడెల్లి పరుశురాములు, అశోక్, హరీష్, మల్సూర్, సాయిరాం, జగదీష్, సైదులు, కృష్ణ, సునీల్, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, రాజ్‌కుమార్, వెంకటేష్, శివ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గండ్ర ను మర్యాదపూర్వకంగా కలిసిన యూత్ అధ్యక్షులు

ప్రభాతవార్త, రేగొండ :



ఇటీవల నూతనంగా రేగొండ, గోరి కొత్తపల్లి ఉమ్మడి మండలం యువజన సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన కోయిల క్రాంతి శుక్రవారం హనుమకొండ లోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్రాంతికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సన్మానించి, పూల గుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పుల్లూరి బాబురావు, పున్నం రవి, పట్టెం శంకర్, బానోతు రవీందర్, యూత్ నాయకులు పున్నం ప్రవీణ్, ముదురుకొల్ల తరుణ్, కొమ్మరాజు భాస్కర్, మేకల శివ, దుగ్యాల స్వామి, రాస ప్రశాంత్, కోయిల కార్తిక తది తరులు పాల్గొన్నారు.

# నేడు సిఎం కప్ గ్రామస్థాయి ఎంపికలు

నెల్లికుదురు,డిసెంబర్ 6, ప్రభాతవార్త

సిఎం కప్ క్రీడ ఎంపికల్లో భాగంగా మండల కేంద్రంలో గ్రామస్థాయి ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు పిజికల్ డైరెక్టర్ ఐలయ్య తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ... స్థానిక జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో కబడ్డీ,ఖోఖోతోపాటు ఇతర ఆటలు ఉంటాయన్నారు.గ్రామస్థాయిలో ఎంపికైనా క్రీడాకారులు మండల స్థాయిలో ఆడాల్సి ఉంటుందన్నారు.ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఉదయం 10గంటలకు ప్రారంభించడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని యువతి, యువకలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఇనుగుర్తి : మండల కేంద్రంలోని జిల్లా



పరిషత్ పాఠశాలల్లో సిఎం కప్ ఆటల నిర్వాహణను నేడు,రేపు నిర్వహించు టకుగాను వాలిబాల్ కోర్టును,ఆటల గ్రౌండ్‌ను సిద్దం చేసినట్లు పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ డైరెక్టర్ రాము,ఉన్నత పాఠశాల పిడి ప్రణయ్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు వార్త

## విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి : ఎస్సై చిర్ర రమేష్‌బాబు

నెల్లికుదురు,డిసెంబర్ 6, ప్రభాతవార్త



మండలంలోని నర్సింహులగూడెం గ్రామంలో ప్రమాధవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై వ్యక్తి మృతిచెందినట్లు స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు.శుక్రవారం ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....నర్సింహులగూడెం గ్రామానికి చెందిన పెద్దగాని సోమయ్య(41) గురువారం సాయిత్రం స్నానం చేయడానికి బాత్రూంకు వెళ్తుండగా,ప్రమాధవశాత్తు బాత్రూంకు ఉన్న విద్యుత్ వైరు తగిలి విద్యుత్‌షాక్‌తో మృతిచెందినట్లు మృతుని బార్య పెదగాని ఉపేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారించాలి

నర్సింహులపేట,డిసెంబర్ 6, ప్రభాతవార్త



ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందచేశారు.ఈ సందర్బంగా జిల్లా కౌన్సిల్ సభ్యులు,మండల శాఖ అధ్యక్షులు వేణుగోపాల్ మాట్లాడుతూ...డిఎస్సి 2024 సంవత్సరంలో నియామకమైన ఉపాధ్యాయులకు త్వరగా వేతనాలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న డిఎ,పిఆర్‌సీ,సరెండర్ బిల్లులకు చెల్లించాలని పలుసమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందచేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హామీల వరకేనా...పనులేమైనా..?

ఇనుగుర్తి,డిసెంబర్ 6, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల శిథిలావస్థకు చేరుకున్న భవనాలను స్థానిక ఎమ్మెల్యే డా.మురళీనాయక్ జులై 21న సందర్శించి,వర్షాలకు కురుస్తున్న పాత భవనాన్ని చూసి చలించిన ఎమ్మెల్యే అసంపూర్తిగా ఉన్న భవనాలకు తన స్వంత నిధుల నుండి రూ.10లక్షలు మంజూరిచేసి 3నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చి,నాల్గు నెలలైనా నేటికి పనులు మొదలు కాకపోవడంతో విద్యార్థులు,విద్యార్థుల తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎమ్మెల్యే మాట నిలపెట్టుకోవ డానికి తక్షణమే పనులు మొదలుపెట్టి విద్యార్థులకు భవనాలను ఉపయోగంలోకి తీసుకరావాలని మండల వాసులు కోరుతున్నారు.

## లక్ష్మీవైన్స్ బీర్లలో చెత్తచెదారం

ఇనుగుర్తి,డిసెంబర్ 6, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని లక్ష్మీవైన్స్‌లో మందుప్రియులకు విక్రయిస్తున్న బీర్లలో చెత్తచెదారం దర్శనం ఇవ్వడంతో పలువురు యువకులు శుక్రవారం బాటిల్‌ను చూపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు.వివరాల్లోకి వెళితే...మండల కేంద్రంలోని లక్ష్మీవైన్స్‌లో కింగ్‌ఫిషర్ బీర్లలలో నీల్లు,చెత్త చెదారంతో కల్తిమద్యం విక్రయిస్తూ వినియోగదారుల జీవితాలతో చలగాటం ఆడుతున్నారని యువకులు ఆరోపించారు.బీర్లు సేవించిన కొందరు వాంతి చేసుకోవడం జరిగిందని వైన్సు నిర్వాహకులకు చూపిస్తే నిర్లక్ష్యపు సమాధానంతో దాటవేస్తున్నారని,ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించి కల్తి బీర్లను అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## లక్ష్మీపురం ఎంఆర్‌పిఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

దుగ్గొండి,డిసెంబర్ 6, ప్రభాతవార్త

ఎంఆర్పిఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా తాళ్లపల్లి రమేష్‌ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఎంఆర్పిఎస్ సమావేశం జరిగింది.ఉపాధ్యక్షులు మామునూరి ప్రేమ్‌సాగర్, ప్రధాన కార్యదర్శి జినుక సుధాకర్, సహాయ కార్యదర్శి హర్షం సురేష్, మామునూరి నవీన్, కో ఆర్డినేటర్ జయరాజు, ముఖ్య సలహాదారుడు మంద పద్మారావు, ఇనుముల స్వామి, తాళ్లపల్లి రవి, జినుక భాస్కర్, మామునూరి ప్రవీణ్ కమిటీ సభ్యులు ఇనుముల శరత్‌చంద్ర, గొర్రె ప్రదీప్, తాళ్లపల్లి శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు.ఈ ఎన్నిక ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు మామునూరి శ్రీధర్ ఎన్నుకున్నారు.



## పగిడిపల్లివాసి అశోక్ కుమార్‌కు డాక్టరేట్

చిన్నగూడూరు,డిసెంబర్6,ప్రభాతవార్త



మండలంలోని పగిడిపల్లి గ్రామానికి చెందిన దుండి అశోక్ కుమార్‌కి తెలంగాణలోని ప్రముఖ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందారు. వరంగల్‌లోని గీసుగొండ ప్రభుత్వ మోడల్ కళాశాలలో అద్యాపకులుగా విదులు నిర్వహిస్తున్న దుండి అశోక్‌కుమార్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్ దళిత సాహిత్యంలో డాక్టరేట్‌ను ప్రకటించింది. నరేటివ్స్ ఆఫ్ రెసిస్టెన్స్ ఏ స్టడీ ఆఫ్ ఐడియాలజీ అండ్ సోషల్ క్రిటిసిజం ఇన్ ద సెలెక్ట్ షార్ట్ స్టోరీస్ ఆఫ్ గోగు శ్యామల అండ్ జూపాక సుభద్ర అనే పరిశోధన గ్రంధానికి డాక్టరేట్ వచ్చినట్లు యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ తెలిపారు. గతంలో 2013లో దేశంలోని ప్రతిష్టాత్మకమైన ఇప్లూ విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీష్ ట్రాన్స్ లేషన్స్ స్టడీస్‌లో అశోక్ రాసిన సిద్దాంత గ్రంథానికి మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు వరించింది. ఈ విషయంలో ఆర్ట్స్ కాలేజి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఖాసీం, మోడల్ కాలేజి ప్రిన్సిపల్ బయ్య సునిత, దళిత మహిళ రచయితల మీద పరిశోధన చేయడం ప్రశంసనీయం అభినందనీయం అన్నారు.

## హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

చెన్నారావుపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అవుతుందని భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో సిపిఎం నెక్కొండ, చెన్నారావుపేట, పర్వతగిరి ఏరియా కమిటీ సభ్యులు సమావేశం పరికి మధుకర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తా అని హామీ ఇచ్చి పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి బస్సులను పెంచడంలో విఫలమైందని అన్నారు. మిగతా నాలుగు గ్యారంటీలు నామమాత్రంగానే ఉన్నాయన్నారు. ప్రజా పోరాటాలకు కమ్యూనిస్టు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏరియా కార్యదర్శి నమిండ్ల స్వామి, కమిటీ సభ్యులు మొగులోజు శారద, మాదాసి యాకూబ్, మొగిళి జనార్దన్‌రెడ్డి, ఏనుగుతల నరేష్, జిల్లా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారికి మాజీ ఎమ్మెల్యే ఆశీర్వాదం

చెన్నారావుపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో చిన్నారిని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశీర్వదించారు.గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు అడువ రమేష్ కూతురు అడువ అస్మిత శారీ ఫంక్షన్ వేడుకలు శుక్రవారం జరిగాయి.ఇందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిన్నారిని ఆశీర్వదించారు.అనంతరం నాయకులు కార్యకర్తలతో పలు విషయాల పైన చర్చించారు.ఈ కార్యక్రమంలో బాల్నె వెంకన్న, కుందె మల్లయ్య, కంది కృష్ణచైతన్య, ఎండి రఫీ, అమ్మ రాజేష్, మల్లయ్య, అడువ అశోక్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వత్తులతో అంబేడ్కర్‌కు ఘన నివాళ్ళు

నెల్లికుదురు(దంతాలపల్లి),డిసెంబర్ 6, ప్రభాతవార్త



అలుపెరుగని పోరాట యోధులు డా.బిఆర్ అంబేడ్కర్ అని ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు సోమారపు లింగయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ,కొవ్వత్తులతో నివాళ్ళర్పించి వర్థంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బడులు,బలహీన వర్గాల అశాజ్యోతి,భారత రాజ్యాంగ సృష్టికర్త,న్యాయ కోవిదుడు అంబేడ్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.అంటరాని తనం,అసమానతలు,వివక్షాలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు,కోట్లాది మంది జీవితాల్లో వెలుగునింపిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన సామాజిక విద్యావేత్త సేను రాజేష్,మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి మధు,అధికార ప్రతినిధి మిడతపల్లి సురేందర్,ఉపాధ్యక్షులు మల్లెపాక మాధవన్,గోపాల్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేడ్కర్ వర్ధంతి

ఇనుగుర్తి,డిసెంబర్ 6, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పెద్దబస్టాండ్ ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి 68వ వర్ధంతి వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షులు పుప్పుల వెంకన్న,ప్రధాన కార్యదర్శి సలీం రామ్,మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,గోపందాస్ కృష్ణ,మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి,మాజీ ఎంపిటిసి పింగిళి రజిత,శ్రీనివాస్,అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు చంద్రయ్య,కట్టయ్య,సుధీర్,రజిని,రాజేష్,నాగల్లి మురళి,యాకయ్య,రవి తదితరులు పాల్గొన్నారు.



# పేదల పెన్నిధి కాంగ్రెస్ పార్టీ

కొత్తగూడ డిసెంబర్ 6 ప్రభాత వార్త : భారీ ఎత్తున ఇందిరమ్మ ఇల్లు ప్రకటించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ అనసూయ సీతక్క,రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పేదవారి సొంతింటి కల సహకారం చేస్తామని హామీ ఇచ్చి భారీగా నూతన ఇందిరమ్మ ఇల్లు ప్రకటించినందుకు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు సుంకరబోయిన నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులకు వారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సారయ్య మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇల్లు మంజూరైనవి ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదు గత గడిచిన 10 ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం పేరుకే డబల్ బెడ్ రూమ్ తప్ప ఏ గ్రామానికి ఇచ్చిన దాఖలు లేవు ప్రతి అర్హులైన నిరుపేదలందరికీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం



ఇందిరమ్మ ఇల్లు అందిస్తుంది దీనిని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్ సింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, కారోజు రమేష్ మాజీ జెడ్పిటిసి, బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, కాడబోయిన జంపయ్య మాజీ వైస్ ఎంపీపీ , ముసుకు వెంకన్న కిసాన్ సెల్ మండల అధ్యక్షులు, బొల్లు రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, బుర్కా పుష్పలత నరేందర్ మాజీ ఎంపిటిసి, ఇర్ప రాజేశ్వర్ మాజీ సర్పంచ్, వెలుదండి వేణు కొత్తగూడ టౌన్ ఉపాధ్యక్షులు, అజ్మత్ పాషా మైనార్టీ సెల్,ఉపేంద్ర చారి, వల్లపు రంజిత్ ఓబీసీ జిల్లా కార్యదర్శి, సిరిగిరి సురేష్, అనిల్, కత్రోజు బిక్షపతి బిసి సెల్ మండల నాయకులు, శిరబోయిన కళ్యాణ్, వెంకటేష్, కృష్ణ, మహిళలు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ రక్షణకై పోరాడుతూ మనువాదుల కుట్రలను ఎండ కట్టండి

కొత్తగూడ డిసెంబర్ 6 ప్రభాతవార్త : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడె మోక్రసీ కొత్తగూడ గంగారం గూడూరు మండలాల సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని నేడు మనువాదులు అనేక కుట్రలు చేస్తూ రాజ్యాంగాన్ని సవరిస్తూ అంతిమంగా మనువాదులకు అనుకూలమైన మణువు రచించిన మనువాద సిద్ధాంతాన్ని అమలులోకి తేవడం కోసం అనేక ప్రయత్నాలను కొనసాగిస్తూ ప్రజల మధ్య వైశ్యామ్యాలు సృష్టిస్తూ భారత ప్రజలను పక్కతోవ పట్టించడం కోసం కృషి చేస్తూ వారు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించిన వారిపై తీవ్ర



నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని అన్నారు.బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో దేశ ప్రజలకి సర్వసత్తాక సామ్యవాద లౌకిక గణతంత్ర రాజ్యాంగం దృఢంగా ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తూ సామాన్య పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనేక పౌర ప్రజాస్వామిక హక్కులను కలిగి ఉన్న భారత రాజ్యాంగం ను రక్షించుకోవడంలో దానిని కాపాడుకోవడంలో భారత ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు బుర్కా బుచ్చు రాములు, యాదగిరి యుగంధర్, పసునూరి రాజమల్లు,గజ్జి సోమన్న, తాళ్ల పెల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ ఉపాధ్యాయులకు అండగా టీఎస్ ఏటీ ఎఫ్

కొత్తగూడ డిసెంబర్ 06 ప్రభాతవార్త : ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల యొక్క సమస్యలకు పరిష్కారించే దిశగా, ఉపాధ్యాయుల యొక్క హక్కుల కొరకు నిరంతరం రాజీ లేని పోరాటాలు చేస్తూ , ఉపాధ్యాయులకు అండగా ఎల్లప్పుడూ టీఎస్ ఏటీఎఫ్ ఉంటుందని జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన బిక్షం అన్నారు.శుక్రవారం టీఎస్ ఏటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని కొమరం భీం విగ్రహం ముందు మండల అధ్యక్షులు భూమయ్య ఆధ్వర్యంలో నిర్వహించి, జెండా ఆవిష్కరణ చారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన బిక్షం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి ఉపాధ్యాయుల యొక్క సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించే దిశగా ప్రత్యేక కార్యచరణ రూపొందించాలని, ఏజెన్సీ ప్రాంతంలో ఉండేటువంటి హక్కులను , మరియు చట్టాలను అమలుపరిచే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని, అదేవిధంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈడబ్ల్యూఎస్ ద్వారా గిరిజన ప్రాంతంలో ఉండేటువంటి నిరుద్యోగులకు మరియు బడుగు బలహీన వర్గాలకు తీరని నష్టం జరుగుతుందని ఈడబ్ల్యూఎస్ కోటలో రిజర్వేషన్ల విషయంపై ప్రభుత్వాలు పునరాలోచించాలని అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా న్యాయపరమైనటువంటి కోటాను రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గంగారం మండల అధ్యక్షులు మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు గట్టి సమ్మయ్య, కొప్పుల నాగేశ్వరరావు, పులుసం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు..



# అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు పరచాలి చేయాలి

కొత్తగూడ డిసెంబర్ 6 ప్రభాతవార్త : అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు పరచాలని ములుగు జిల్లా నియోజకవర్గ టిఆర్ఎస్ నాయకులు భూక్యా జంపన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.



ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు యాదవ్, ప్రజా ప్రతినిధి నెహ్రూ నాయక్, ఎక్స్ సర్పంచ్ బుపతి తిరుపతి, ఎక్స్ ఎంపీటీసీ నానుబోతుల స్వప్న లింగన్న యాదవ్, బానోత్ సుగుణ కిషన్ నాయక్, అజ్మీరా రజిత రమేష్ నాయక్, జిమ్మిడి వెంకటేశ్వర్లు, శ్రీను, వెంకన్న, పశుల గట్టయ్య, బొల్లు రవి, వాసం వెంకన్న,ఉల్లెంగుల బలకోమురు, ఆవుల రమేష్, బొడ బిక్షపతి, పత్తి పకా వెంకన్నచారి, బండి శివాయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షునిగా బోనాల ప్రవీణ్ చారి

కొత్తగూడ డిసెంబర్ 6 ప్రభాతవార్త: మండల కేంద్రానికి చెందిన బోనాల ప్రవీణ్ చారిని తెలంగాణ ఉద్యమకాపోటోరుల ఫోరం మండల అధ్యక్షునిగా నియమించడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు గతంలో 2004 నుండి 2013 వరకు తెలంగాణ విద్యార్థి ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించడం జరిగిందని అంతేకాకుండా ఎన్నోసార్లు రాస్తారోకోలు, అరెస్టులు,



లాఠీచార్జ్ సంఘటనలు ఎదుర్కోవడం జరిగిందని అంతే కాకుండా తెలంగాణ విద్యార్థి మహాపాదయాత్ర పేరుతో 250 కిలోమీటర్లు శాతవాహన యూనివర్సిటీ కరీంనగర్ నుండి ఉస్మానియా యూనివర్సిటీ హైద్రాబాద్ వరకు పార్లమెంట్ లో తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ పాదయాత్ర చేపట్టడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన టీయూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, రాష్ట్ర మహిళా పొత్తు జ్యోతి రెడ్డి , సంబరావు , రాష్ట్ర కార్యదర్శి వీరాసింగ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు రజినీకాంత్, కోర్డినేటర్ చిలువేరు రమేష్ , మహబూబాబాద్ నారాయణ సింగ్ లకు కృతజ్ఞతలు తెలిపారు




# ఎస్‌సి కాంప్లెక్స్ స్థలాన్ని పరిశీలించిన ఇడి

గూడూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త గూడూరులో ఎస్‌సి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు కేటాయించిన స్థలానికి ఎస్సీ కార్పోరేషన్ ఇడి శ్రీనివాసరావు శుక్రవారం పరిశీలించారు. నిరుద్యోగ దళిత యువకులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో నాలుగు దశాబ్దాల క్రితం ఎస్సీ కార్పోరేషన్



ఆధ్వర్యంలో పది గదులతో కూడిన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు స్థలాన్ని సేకరించగా కాంప్లెక్స్ నిర్మాణ ప్రక్రియ ఆదిలోనే ఆగిపోయింది. ఆ తర్వాత యేళ్ల తరబడిగా దీని గురించి పట్టించుకున్న వారు లేక స్థలం కొంతమేర అన్యాక్రాంతమైందన్న ఆరోపణలు వచ్చాయి. రాష్ట్రస్థాయి వరకు దీనిపై పలువురు ఫిర్యాదులు అందజేయగా రెండేళ్ల క్రితం అప్పటి ఎస్సీ కార్పోరేషన్ అధికారులు స్థల పరిశీలన చేసి ఉన్న స్థలం వరకు హద్దులు నిర్ణయించి హెచ్చరికె బోర్డులు కూడా ఏర్పాటు చేసారు. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలో రూ.25 లక్షలు మంజూరు కాగా నిర్మాణ బాధ్యతలను ఐడిసికి అప్పగించారు. అయినప్పటికీ ఆ ప్రక్రియ మళ్లీ పెండింగ్‌లో ఉండిపోయింది. కాగా కార్పోరేషన్ ఇడిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు శుక్రవారం ఈ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ ప్రక్రియలో కదలిక తెచ్చే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అందుబాటులో ఉన్న నిధులతోనే ఎన్ని గదుల నిర్మాణం సాధ్యమైతే అన్ని గదులు నిర్మించే ప్రయత్నం చేస్తామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్లాన్ ప్రకారం నిర్మాణం చేపట్టడానికి మంజూరైన నిధులు సరిపోవన్న నెపంతో ఇంతకాలంగా పనులు చేపట్టడానికి ఎవరు ముందుకు రాలేదన్నారు. అయితే ఈసారి వచ్చే ఫిబ్రవరి మాసాంతం వరకల్లా పనులు ప్రారంభిస్తామని శ్రీనివాసరావు తెలిపారు.

# కోబల్‌తండాలో పశువైద్య శిబిరం

గూడూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త మండలంలోని కోబల్‌తండాలో శుక్రవారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధకశాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు



గర్భకోశ వ్యాధులకు చికిత్స చేసారు. రైతులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన పశువైద్యాధికారులు రాము, శ్రీనాథ్‌లు మాట్లాడుతూ పుట్టిన ప్రతి దూడకు గంటలోపు జున్ను పాలు తాగించాలని దాని వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. దూడ పుట్టిన 24 గంటల్లో టిటి ఇంజక్షన్లు వేయించాలని సూచించారు. ప్రతి రైతు పశువుల మేత కోసం కనీసం పది గుంటల్లో పచ్చగడ్డి సాగు చేసుకోవాలన్నారు. ఆవులు, గేదెలకు కృత్రిమ గర్భధారణ ఎలా చేపట్టాలన్నదాని గురించి వివరించారు. ఈ వైద్యశిబిరంలో 76 పశువులను తరలించగా కొన్నింటికి నట్టల నివారణ మందు ఇవ్వడం జరిగిందని, మరికొన్నింటికి గర్భకోశ వ్యాధుల నిర్ధారణ, సాధారణ వైద్య చికిత్సలు చేసి మందులు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పశు వ్యాధులపై అవగాహన కలిగిస్తూ రూపొందించిన కరపత్రాలను ప్రదర్శించారు. శిబిరంలో ముల్కలపల్లి పశువైద్యాధికారి శ్రవణ్‌కుమార్, గోపాలమిత్రలు భాస్కర్, వెంకన్న, సురేష్, పూల్‌సింగ్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడిపై దాడికి నిరసన

గూడూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త మహబూబ్‌నగర్ జిల్లా బాదేపల్లి ప్రభుత్వ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడిపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని టిపిటిఎఫ్, టిఎస్‌య ుటిఫ్ మండలశాఖల అధ్యక్షులు ఈక ఆదినారాయణ, డబ్బకట్ల రమేష్‌లు తెలిపారు. ఈమేరకు మండలంలోని దామరవంచ ప్రాథమికోన్నత పాఠశాల ప్రాంగణంలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పుతూ వారి ఎదుగుదలకు కారకులవుతున్న ఉపాధ్యాయులపై ఇటీవల భౌతిక దాడులు సాధారణమయ్యాయని, ఉపాధ్యాయులకు తగిన రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేసారు. ఉపాధ్యాయులకు, సమాజానికి మధ్య అంతరాలు ఏర్పడడానికి ప్రభుత్వాలే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు వెంకన్న, కోటి పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### - తెలంగాణ విద్యాకమిషన్ సభ్యులు విశ్వేశ్వర్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



విద్యార్థులు ఉన్నతశిఖరాలను అధిరోహించాలని తెలంగాణ విద్యాకమిషన్ సభ్యులు విశ్వేశ్వర్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని వివిధ పాఠశాలలను, భవిత, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. అనంతరం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు విశ్వేశ్వర్ విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల సంక్షేమంతోపాటు గుణాత్మక విద్య అందించేందుకు చేపడుతున్న కార్యక్రమాల గురించి కమిషన్ సభ్యులకు వివరించారు. ఈనేపథ్యంలో విద్యాకమిషన్ సభ్యులు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం చాలా చక్కగా పనిచేస్తుందన్నారు. సాంఘీక సంక్షేమ గురుకులం, కేజీబీవీలో విద్యార్థులకోసం తీసుకుంటున్న చర్యలు బాగున్నాయన్నారు. విద్యార్థులకు అందించే ఆహారంపట్ల నాణ్యత ప్రమాణాలు సరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. కూరగాయలను నిల్వ ఉంచే ప్రాంతాలు బియ్యం వంట సరుకులన్నీ శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా భోజనానికి ముందు తరువాత చేతులు పరిశుభ్రత పాటించాలని, వీటితోపాటు వీలైతే వేడి నీటిని అందించేందుకు కృషిచేయాలని, దీంతో సీజనల్‌గా వచ్చే జలుబు, జ్వరం రాకుండా ఉండే అవకాశం ఉంటుందన్నారు. వచ్చే పదవ తరగతి, ఇంటర్ బోర్డుపరీక్షల్లో మంచి ఫలితాలను సాధిస్తారని ఆకాంక్షించారు.

-సే.ఘన్‌పూర్ పాఠశాలలు అంగన్‌వాడీల సందర్శన : నియోజకవర్గంలోని వివిధ పాఠశాలలను, భవిత, అంగన్‌వాడీ కేంద్రాలను తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు విశ్వేశ్వర్ సందర్శించి పరిశీలించారు. ముందుగాజ్యోతి రావుపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో ఉదయం అల్పాహారాన్ని పర్యవేక్షించారు. మెనూ ప్రకారం అందుతున్న భోజనంగా గురించి తెలుసుకున్నారు. అనంతరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వందశాతం ఉత్తీర్ణత సాధించడానికి ఎలాంటి కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నారు, మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న పోషక పదార్థాల గురించి అంగన్‌వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులకోసం పనిచేస్తున్న భవిత కేంద్రాన్ని తనిఖీచేసి వారి కోసం చేపడుతున్న కార్యక్రమాల గురించి మండల విద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆశ్రమ బాలిక గురుకుల పాఠశాల విద్యార్థినులతో మాట్లాడారు. అక్కడ అందుతున్న సదుపాయాల గురించి ఆరా తీయగా, పౌష్టికాహారాన్ని అందించాలని, ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యసమస్యలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులు, విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో డీఈఓ రమేష్, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, సాంఘిక సంక్షేమ అధికారి విక్రమ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి ప్రేమకళ, జిల్లాసంక్షేమ అధికారి ఫ్లోరెన్స్, ఇంటర్ జిల్లా విద్యాధికారి జితేందర్, జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం కార్యదర్శి నరసింహరావు, రమేష్, శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎం.సంపత్, శ్రీకాంత్‌రెడ్డి, ఏపీవోశ్రీధర్, డీసీఈబీ సహాయ కార్యదర్శి మెరుగు రామరాజు, వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు కొమురయ్య, రాజేందర్, విష్ణుమూర్తి, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్‌లు శ్రీనివాసరావు, కుమారస్వామి, అన్నపూర్ణ పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### - మంత్రి కొండా సురేఖ

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండాసురేఖ అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండాసురేఖ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, ఆర్డీవో గోపీరాం పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి విషయాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా జరగాలన్నారు. కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కుల పంపిణీ పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు అందచేయాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా అమలు చేస్తున్న ఆర్థిక సహాయాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో మరిన్ని దేవాలయాల అభివృద్ధి కొరకు ఎటువంటి బేషాజాలం లేకుండా వందశాతం సహకరిస్తామని తెలిపారు. ఈ నేపథ్యంలో జనగామ ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి సీడీపీ నిధులను కేటాయిస్తామని తెలిపారు. అనంతరం బచ్చన్నపేట, జనగామ, నర్మెట, తరిగొప్పుల మండలాలకు చెందిన మొత్తం 225మంది లబ్ధిదారులకు చెక్కులను మంత్రి పంపిణీచేశారు. అలాగే గురువారం నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో భాగంగా క్రికెట్‌లో గెలుపొందిన రెవెన్యూశాఖ బృందానికి మంత్రి మెడల్స్‌తోపాటు కప్పును అందచేశారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, లబ్ధిదారులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

### -జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి

**కురవి,డిసెంబర్6,ప్రభాతవార్త:**



రాబోయే వార్షిక పరీక్షల్లో పదవ తరగతి విద్యార్థులు బాగా చదివి వందశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించి ప్రతిరోజు టెస్ట్‌లు నిర్వహించాలన్నారు. పదోవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, స్నాక్స్‌లను దాతల ద్వారా అందేలా చూడాలన్నారు. పాఠశాల వాతావరణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని, మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. వారి వెంట ఎసిజిఈ శ్రీరాములు, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ప్రధానోపాధ్యాయులు వాహిద్, ఎఎస్‌వో సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వన్యప్రాణుల వేటలో ముగ్గురు అరెస్ట్

**భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:**



వన్యప్రాణులను వేటాడిన కేసులో నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎఫ్ ఆర్ వో భూపాలపల్లి తెలిపారు. వివరాల్లోకి వెళితే భూపాల్ పల్లి మండలం కమలాపూర్ గ్రామంలో దుప్పిని వేటాడారని సమాచారంతో రైడ్ చేసి కొంత అడవి మాంసం తో పాటు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా మొత్తం నలుగురు వ్యక్తులు కలిసి ఈ వేటలో పాల్గొన్నట్లు ఒప్పుకోవడం జరిగిందని వారిలో మందరపు సారయ్య, మందరపు రాములు, భీముని బిక్షపతి, ఏమని ఐలయ్య లపై వన్యప్రాణ చట్టం 1972 ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వారిలో ఒకరు పరారీలో ఉండడం వల్ల అతని కోసం గాలింపు చేపట్టి దొరకగానే కోర్టులో ప్రొడ్యూస్ చేయడం జరుగుతుందని మిగతా ముగ్గురిని భూపాలపల్లి కోర్టులో ప్రొడ్యూస్ చేయగా వారికి 14 రోజుల రిమాండ్ న్యాయస్థానం ఇవ్వడం జరిగిందని పై నలుగురు వ్యక్తులు కూడా కమలాపూర్ గ్రామానికి చెందిన వారిని తెలిపారు.

# ప్రజా సమస్యల అధ్యయనానికి ఇంటింటికి సిపిఎం

### -సిపిఎం కేంద్రకమిటీ సభ్యుడు జి.నాగయ్య

**మహబూబాబాద్ టౌన్,డిసెంబర్6,ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి రాబోయే కాలంలో ప్రజా పోరాటాలను ఉదృతం చేయడానికి ఈ నెల 8 నుండి 20వరకు ఇంటింటి సర్వేలు నిర్వహించనున్నట్లు సిపిఎం కేంద్రకమిటీ సభ్యుడు జి.నాగయ్య తెలిపారు. శుక్రవారం గునిగంటి రాజన్న అధ్యక్షతన జరిగిన విస్తృతస్థాయి సమావేశానికి వారు హాజరై మొదటగా అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశం చుట్టుప్రక్కల ఉన్న దేశాల్లో ఎర్రజెండా రెపరెపలాడుతుందని అన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలను నిలదీసేది కేవలం ఎర్రజెండా మాత్రమే అన్నారు. పేదలు, కార్మికులు ఐక్యంగా పోరాడితేనే భవిష్యత్తు బాగుంటుందన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో ఇచ్చిన హామిలు అమలుకు నోచుకోలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ఏ ఒక్క హామిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. రాబోయే కాలంలో ప్రజాసమస్యల పరిష్కారం కోసం సిపిఎం నిరంతర పోరాటాలను ఉదృతం చేయడం కోసం సర్వేల పేరుతో ప్రజల దగ్గరకి వెలుతుందని, ఈ సర్వేల ద్వారా వచ్చిన సమస్యలపై ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాదుల శ్రీనివాస్, కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, ఆకుల రాజు, శెట్టి వెంకన్న, అలువాల వీరన్న, శ్రీనివాస్, ఉపేందర్, బానోత్ సీతారాం తదితరులు పాల్గొన్నారు.




# గణపురం మండల కేంద్రం రూపురేఖలు మారుస్తా

**ప్రభాత ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి**



రానున్న రోజుల్లో గణపురం మండల కేంద్రం రూపురేఖలను హైదరాబాద్ తరహాలో మారుస్తానని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం 18 కోట్ల నిధులతో ఫోర్ లైన్ రోడ్ల పనులను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న 10 సంవత్సరాల కాలంలో గణపురం మండల కేంద్రం ఎటువంటి మార్పు జరగలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక గణపురం మండలాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే అన్నారు. రానున్న రోజుల్లో గాంధీనగర్ నుండి జంగాలపల్లి వరకు ఫోర్ లైన్ రోడ్లు నిర్మించి సెంటర్ లైటింగ్ ను , డ్రైనేజ్ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే గండ్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, పంచాయతీ సెక్రటరీ విజేందర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్, పిఎసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దూదపాక శంకర్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోనాల రాజమౌళి , కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బదిలీ ఎస్సై శాఖాన్ కు ఘనంగా వీడ్కోలు

*చిట్యాల, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*



చిట్యాల పోలీస్ స్టేషన్ లో గత మూడు ఏళ్లుగా సెకండ్ ఎస్సైగా పనిచేసిన ఎండి షా ఖాన్ రేగొండకు బదిలీ అయ్యారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ వేడుకోలు సమావేశాన్ని ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సిఐ మల్లేష్, ఎస్ఐ శ్రావణ్ కుమార్, పోలీస్ సిబ్బంది శాలువాలతో సత్క రించి , ఘనంగా వీడుకోలు పలికారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సమ్మిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సురేందర్, కానిస్టేబుల్ లు నవీన్, లాల్ సింగ్, లింగన్న, నాగరాజు, సందీప్, శ్రీనివాస్, కోమల, మమత, జి మమత, లలిత, శ్రావణి, హోంగార్డులు ప్రసాద్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి. ..

### ధర్మసమాజ్ పార్టీ జిల్లా కోశాధికారి నాగరాజు.

*చిట్యాల, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*



అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, ధర్మసమాజ్ పార్టీ జిల్లా కోశాధికారి శీల పాక నాగరాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని, ఆశయాలను కొనసాగించడం అంటే భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఓటు హక్కు ద్వారా రాజకీయ యుద్ధం చేయడమే అని ఉన్నారు. రాజకీయ యుద్ధాన్ని తెలంగాణ రాష్ట్రంలో ధర్మ సమాజ్ పార్టీ ప్రస్థాపక అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజు మాత్రమే కొనసాగిస్తారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పుల్ల అశోక్, ప్రధాన కార్యదర్శి నేరెళ్ల రమేష్, కోశాధికారి రత్న రమేష్, కార్యదర్శి మట్టవాడ కుమార్, నాయకులు చిలుముల శశి కుమార్ , చిలుముల కృష్ణ, పాల్ చరణ్, బంజర్ల ఉదయ్, చిలుముల వంశీ, వాసాల విజయ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

*ప్రభాతవార్త,రేగొండ :*



డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అంకం రాజేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ చేయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు మైస సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా కేసులో ఒకరిపై కేసు నమోదు

*ప్రభాతవార్త, రేగొండ :*

గుడుంబా కేంద్రాలపై శుక్రవారం పోలీసులు దాడులు నిర్వహించారు. మండలంలోని చెన్నాపురం గ్రామంలో రాచర్ల ఆగయ్య గుడుంబా అమ్ముతున్నట్లు సమాచారం అందడంతో అతని ఇంటిలో సోదాలు నిర్వహించగా 15 లీటర్ల గుడుంబా దొరికినట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు. ఆగయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడిగా నగునూరి రజినీకాంత్ గౌడ్

*భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 6, ప్రభాతవార్త :*



యువజన కాంగ్రెస్ ఎన్నికలలో భూపాలపల్లి నియోజకవర్గ అధ్యక్షుడిగా నగునూరి రజినీకాంత్ గౌడ్ అత్యధిక మెజార్టీతో గెలుపొందాడు. యువజన కాంగ్రెస్ ఎన్నికలు ఆన్లైన్ విధానంలో పోట పోటీగా జరిగాయి. ఈ క్రమంలో భూపాలపల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా నగునూరి రజినీకాంత్ గౌడ్ గెలుపొందాడు. వారు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు మరియు సీనియర్ నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపాడు. నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ యూత్ కార్యకర్తలకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మహేష్ ఎన్నిక

*భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:*



భూపాలపల్లి మున్సిపాలిటీ కి చెందిన చుంచుల.మహేష్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఎంతగానో కృషి చేశారు అందులో చుంచుల మహేష్ భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు శక్తి వంచన లేకుండా కష్టపడ్డాడు. దాని ఫలితంగా యువజన కాంగ్రెస్ ఎన్నికలలో మహేష్ కు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎన్నుకున్నారు. అనంతరం చుంచుల మహేష్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు ఎన్నికలలో పోటీ చేసే విధంగా అవకాశం కల్పించే విధంగా కృషి చేస్తానన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

*ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి*



కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రానికి అభివృద్ధి పనులకు వచ్చిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో మండల కేంద్రానికి చెందిన పెండ్యాల వెంకటేష్ ఎన్నిక కాగా ఎమ్మెల్యే గండ్ర శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ పోటీలో తనకు యువతి, యువకులు, విద్యార్థిని,విద్యార్థులు అండగా నిలిచి గొప్ప విజయాన్ని అందించారని తెలిపారు. ఈ విజయం గణపురం మండల యువతి,యువకుల విజయమేనని నిత్యం వారి సేవలో నిమగ్నం అవుతానని వెంకటేష్ ముదిరాజ్ తెలిపారు. గెలుపుకు సహకరించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## అయ్యప్ప స్వామి వేషంలో ఘరానా మోసం. ..

*చిట్యాల, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో గత కొంతకాలంగా అయ్యప్ప స్వాములు బిక్షాటన చేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఓ ఘరానా గుర్తు తెలియని మోసగాడు అయ్యప్ప స్వామి వేషంలో చింతలపల్లి గ్రామాలకు చెందిన మూసాపురి రజిత ఇంటికి వెళ్లి బిక్షాట న చేసిన ట్లు తెలిపారు. చెంబులో నీళ్లు తీసుకురమ్మని, చెప్పిన స్వామి, ఆమె చేతిని సైతం నీళ్లలో ఉంచమని మాయ చేసాడు. దీంతో ఒక్కమారుగా మతిభ్రమించిన మహిళ బీరువా లో రూ 7 వేల నగ దును తీసుకువచ్చి స్వామి చేతిలో పెట్టిందని, నగదును అందుకున్న స్వామి అక్కడి ఉడా యించినట్లు పేర్కొన్నారు. అనంతరం తే రుకున్న మహిళ డబ్బులు లాకెళ్లిన మోసపూరిత స్వామి విషయం బయటికి చెప్పడం అందరూ విస్మయానికి గురయ్యారు. కొంతమంది వ్యక్తులు అతని కోసం వెతికినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. బిక్షాటన చేసుకుంటూ వచ్చే అయ్యప్ప మోసపూరిత స్వాములను నమ్మవద్ద నీ గ్రామ పెద్దలు తెలిపా రు.

## యూత్ కాంగ్రెస్ నాయకునికి ఘన సన్మానం

*కాటారం, డిసెంబర్ 6, ప్రభాతవార్త*



యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షునిగా చీమల సందీప్ ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం ఘనంగా శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూపెల్లి రాజు, చీమల రాజు, చీమల సత్యం, కామీడీ వెంకటరెడ్డి, గడవేని దేవేందర్, గోనె శ్రీనివాస్, సింగిరెడ్డి మధుకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## యామన్ పల్లిలో ఇందిరా శక్తి క్యాంటిన్ ఏర్పాటు

*మహాముత్తారం, డిసెంబర్ 6, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలోని యామన్ పల్లిలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ జిల్లా అడిషనల్ డిఆర్ డిఓ గోవిందరావు ప్రారంభించారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని సంకల్పంతో ఇంద్ర శక్తి క్యాంటీలలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో, డిపీఎం సోమయ్య, ఏపిఎం బి. రామకృష్ణ, సీసీలు, మండల సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన పవన్ శర్మ

*కాళేశ్వరం, డిసెంబర్ 6, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన పరుశవేణి నాగేష్ మహాదేవపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమితులయ్యారు ఆయన నియమానికి కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ వ్యవహారాల ఐటి శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు శ్రీపాదరావు ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్లా శ్రీనుబాబు లకు మహాదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు నగేష్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎల్లప్పుడూ కృషి చేయాలనీ వారు కోరారు

## స్టేట్ జాయింట్ సెక్రటరీ గా సత్యనారాయణ

*కాళేశ్వరం,డిసెంబర్ 6, ప్రభాతవార్త,*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామ పంచాయితీలో విధులు నిర్వహిస్తున్న మంచిర్యాల జిల్లాకు చెందిన సత్యనారాయణ తెలంగాణ పంచాయితీ కార్యదర్శిల సెంట్రల్ ఫోరమ్ స్టేట్ జాయింట్ సెక్రటరీగా నియమితులైయ్యారు అయన నియమితుల పట్ల మిత్రులు కాళేశ్వరం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు

## అమ్మవారికి విశేష పుష్పార్చన

*కాళేశ్వరం, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగ నిర్వహిస్తున్న ప్రజపాలన దినోత్స వాలలో భాగంగా దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు తెలంగాణ లోని ప్రతి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని శుక్రవారం రోజున శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో శుభానంద అమ్మ వారికి విశేష పుష్పార్చన నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెడెంట్ బుర్రి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్,గ్రామశాఖ అధ్యక్షులు మంగాయి లక్ష్మణ్,సీనియర్ నాయకులు మాచెర్ల సారయ్య,గందె సిరి సత్యనారాయణ, రెవెల్లి నాగరాజు,గందె సిరి మధుసుదన్, యువనాయకులు కావేరి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

*పర్వతగిరి, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని కల్లెడ గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి పురష్కరించుకుని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్‌కు పాలాభిషేకం చేసి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం యూత్ అధ్యక్షులు చినపాక శ్రీకాంత్ మాట్లాడుతూ డిసెంబర్ 6న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారన్నారు. అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్య, ఉపాధి, రక్షణ, నివాసం మరియు భావ ప్రకటనలు సమ న్యాయ రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నక్కరాజు, దండంపెల్లి సైదులు, మాజీ ఉపాధ్యక్షులు జిల్లా కుమార్, సారయ్య, లచ్చయ్య, నక్క రాములు, సతీష్, కుమార్, శ్రీను, వినయ్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి యూత్ ఆధ్వర్యంలో...

మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని అల్లూరి యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ ఎంపిటిసి మాట్లాడుతూ డిసెంబర్ 6న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించామన్నారు. అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్య, ఉపాధి, రక్షణ, నివాసం మరియు భావ ప్రకటనలు సమ న్యాయ రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజనిర్మాణంలో బాబాసాహెబ్‌ను ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్యా సమితి సింబల్ ఆఫ్ నాలెడ్జ్‌గా గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్లు నాగుల కుమారస్వామి, చీదురు తిరుపతి, పీసారి వెంకటస్వామి, ఎడెల్లి ప్రదీప్, మాడుగుల పరుషరాములు, నాదారపు యాకయ్య, అక్కల రాజు, నీరటి సంపత్, కొప్పు సంపత్, రాజశేఖర్, ప్రకాష్, అశోక్, భిక్షపతి, సమ్మయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో...

భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన రాజనీతిజ్ఞుడు డా. బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆ మహనీయుడి స్మృతికి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన రాష్ట్ర అంబేద్కర్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిట్టపల్లి నాగార్జున, ఆలయ చైర్మన్ బెల్లం రాజు, రాధిక, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మంద రవీందర్, యూత్ అధ్యక్షులు కారింగుల రాము, గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు, గ్రామ ప్రజలు, యూత్ నాయకులు నివాళులర్పించారు.

## ఉప్పరపల్లిలో అంబేడ్కర్ వర్ధంతి

*కేసముద్రం, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ వర్ధంతిని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని అంబేడ్కర్‌కు నివాళులర్పించిన జర్నలిస్టు రవిచంద్ర మాట్లాడుతూ భారతదేశానికి అంబేడ్కర్ అందించిన సేవలను కొనియాడారు. దేశంలో ప్రజాస్వామ్య పరిపాలనకు ఆయన రచించిన రాజ్యాంగమే మూలమన్నారు. నేటి తరం అంబేడ్కర్ ఆశయాలతో ముందుకు నడవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## వ్యవసాయ బావిలో గుర్తుతెలియని వ్యక్తి శవం

*కేసముద్రం, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

మండలంలోని విలేజి కేసముద్రం శివారులోని ఓ వ్యవసాయబావిలో శుక్రవారం ఓ గుర్తుతెలియని మృతదేహాన్ని కనుగొన్నారు. తమ పొలాలకు వెళ్లిన రైతులు ఓ వ్యవసాయబావిలో తేలుతూ ఉన్న మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారమందించారు. ఈమేరకు సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ మురళీధర్‌రాజు బావిలోని మృతదేహాన్ని పరిశీలించారు. విచారణ జరిపి త్వరలో వివరాలు వెల్లడిస్తామని ఆయన తెలిపారు.

## అంతర్జాతీయ సదస్సుకు ఆచార్య మల్లికార్జునరెడ్డి

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 6 ప్రభాతవార్త :*

అమెరికన్ జియోఫిజికల్ యూనియన్ -24 అంతర్జాతీయ సదస్సుకు జియాలజి ప్రొ. ఆర్. మల్లికార్జునరెడ్డి, కేయూ జియాలజి విభాగం హెడ్ ప్రొ. ఆర్. మల్లికార్జునరెడ్డి కాకతీయ విద్యాలయం జియాలజీ విభాగం హెడ్ ప్రొ. ఆర్. మల్లికార్జునరెడ్డి అమెరికా సంయుక్త రాష్ట్రాలు, వాషింగ్టన్ డీసీలో ఈనెల 9వ తేదీ ఉంచి 13వ తేదీ వరకు నిర్వహించే 24 అంతర్జాతీయ భూగోళశాస్త్రం సదస్సులో తన పరిశోధనపత్రం టుఫిసీక్ కింబర్లైట్ ఫ్రమ్ రాయచూర్ కింబర్లైట్ ఫీల్డ్, ఈస్టర్న్ ధార్వార్ క్రేటాన్, పెనిన్సులర్ ఇండియా, మినరలాజికల్ ఎవిడెన్స్ రిలేటెడ్ టు దేర్ పార్మేషన్ సమర్పించుటకు నిర్వాహకుల నుంచి ఆహ్వానం అందింది. ఈమేరకు ఆయన డిసెంబరు 6న అమెరికా సంయుక్త రాష్ట్రాలకు వెళ్లనున్నారు. ఈసందర్భంగా కేయూ వీసీ ఆచార్య కె. ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి. మల్లారెడ్డి, జియాలజి విభాగ బోధన, బోధనేతర, పరిశోధక విద్యార్థులు ప్రొ. మల్లికార్జునరెడ్డికి అభినందనలు తెలియచేశారు.

## గూడూరులో అంబేడ్కర్ వర్ధంతి

*గూడూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త*



భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ 68వ వర్ధంతిని గూడూరు మండలంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈమేరకు గూడూరు బస్టాండ్ సెంటర్‌లో, మండలంలోని పొనుగోడు, అప్పరాజుపల్లి గ్రామాల్లో వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో అంబేడ్కర్‌కు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. పొనుగోడులో నిర్వహించిన కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా కార్యదర్శి బెజ్జం రమేష్. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ మధు, హెచ్ఎం సురేష్ తదితరులు పాల్గొనగా గూడూరు బస్టాండ్ సెంటర్‌లో అంబేడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సింగుడాల వీరస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, బీరం శ్రీపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కటార్‌సింగ్, రహీంపాషా, బోడ ఎల్లయ్య, సురేష్, బిజెపి మండల అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్, నాగరాజు, పార్నంది రామయ్య, ఎమ్మీఓ రవికుమార్, హెచ్ఎం సుజాత పాల్గొని అంబేడ్కర్ ఫ్లెక్సీకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మండలంలోని అప్పరాజుపల్లి గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జైభీమ్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సాయిరాంతో పాటు పలువురు నివాళులర్పించారు.

## బస్టాండ్ అభివృద్ధి నిధుల కొరకు వినతి

*గూడూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త*



గూడూరు ఆర్టీసి బస్టాండ్ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు పలువురు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి గురువారం వినతిపత్రం అందజేసారు. మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్ సమక్షంలో మంత్రిని కలిసిన నాయకులు బస్టాండ్ అభివృద్ధి పనులు చేపట్టేందుకు తయారు చేయించిన ఎస్టిమేషన్ పేపర్లను ఆయనకు అందజేసారు. సదరు నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో కత్తి స్వామితో పాటు పార్టీ నాయకులు అమరేందర్‌రెడ్డి, ఎండి యాకుబ్‌పాషా, శివకృష్ణ, కిషన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు చిక్కిన రాయపర్తి ఎస్.బి.ఐ బ్యాంక్ దోపిడి దొంగల ముఠా సభ్యులు

*రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 6*

గత నెల 18వ తేది అర్ధరాత్రి రాయపర్తి మండల కేంద్రంలోని ఎస్.బి.ఐ బ్యాంక్‌లో దోపిడికీ పాల్పడిన ఉత్తరప్రదేశ్, మహరాష్ట్రకు చెందిన ఏడుగురు సభ్యుల ముఠాలోని ముగ్గురు దొంగలను వరంగల్ పోలీసులు అరెస్టు చేయగా, ప్రధాన నిందితుడితో సహా మరో నలుగురు నిందితులు ప్రస్తుతం పరారీలో వున్నారు. పోలీసులకు పట్టుబడిన నిందితుల నుండి పోలీసులు సుమారు ఒక కోటి ఎన్కబై లక్షల నాలుగువేల రూపాయల విలువ గల రెండు 2కిలోల 520 గ్రాముల బంగారు అభరణాలు, ఒక కారు, పదివేల రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 1 . అంౠద్ అన్సారీ, తండ్రి పేరు అన్సారీ ఆహ్మద్, వయస్సు 34, షేహవాజ్‌పూర్, బుడాన్ తాలుకా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం. 2. షాఖీర్‌ఖాన్ ఆలియాస్ బోలెఖాన్, తండ్రి పేరు నవాబ్ ఖాన్, వయస్సు 28, బుడాన్ తాలుకా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం. 3. హిమాన్ష బిగాం చండ్ జాన్వర్, తండ్రిపేరు బిగాం చండ్, వయస్సు 30, మోటల గ్రామం, తాలుకా, బుల్దనా జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు కాగా. ప్రస్తుతం పరారీలో వున్న నిందితుల వివరాలు: మహమ్మద్ నవాబ్ హసన్, తండ్రి పేరు జకీర్ అలీ, వయస్సు 39, కక్రలా గ్రామం, బదౌన్ జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం. 2. అక్షయ్ గజానన్ అంబోర్, తండ్రి పేరు గజానన్, వయస్సు 24, సైగావ్ గ్రామం, చికిల్లి తాలుకా, మహరాష్ట్ర. 3. సాగర్ భాస్కర్ గోర్, తండ్రి భాస్కర్ గోర్, వయస్సు 32, ఫ్కునె మోటాల గ్రామం, బుల్దానా జిల్లా, మహరాష్ట్ర. 4. సాజిద్ ఖాన్, తండ్రిపేరు జకీర్ అలీ ఖాన్, వయస్సు 35, కక్రలా గ్రామం, బడాయు జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గుర్తించబడ్డారు.

. సేకరించిన సమచారంలో నిందితులు వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ఎస్.బి.ఐ బ్యాంక్ చోరీ అనువైనదిగా గుర్తించి ఈ బ్యాంక్‌లో చోరీ చేసేందుకు ఈ ముఠా సిద్ధపడ్డారు. ఈ చోరీలో భాగంగా నవంబర్ 18తేది అర్ధరాత్రి తెలవారితే 19 తారీకున నిందితులు హైదరాబాద్ నుండి నిందితుల్లో ఒక్కడెన హిమాష్ను డ్రెవింగ్ చేస్తున్న ఒక కారులో రాయపర్తి గ్రామ శివారు ప్రాంతాని చేరుకున్నారు. కారును తిరిగి తెల్లవారుజామున నాలుగు గంటలకు రమ్మని కారుని వెనక్కి తిప్పి పంపారు. అనంతరం మిగితా అరుగురు నిందితులో పంట పొలాల ద్వారా నిందితులు రాయపర్తి కేంద్రంలోని ఎస్.బి.ఐ బ్యాంక్ దక్షిణ భాగానికి రాత్రి 11 గంటలకు చేరుకోని అక్కడ వున్న కిటీకిని నిందితులు తోలగించి బ్యాంక్ లోనికి చోబడిన ఈ ముఠా సభ్యులు ముందుగా బ్యాంక్ సెక్యూరిటీ అలారంతో పాటు, సిసి కెమెరాల వైర్లను నిందితులు కట్ చేసి ఇద్దరు నిందితులను తొలగించిన కిటీకి వద్ద కాపలగా వుంచి ప్రధాన నిందితుడితో సహ మరో నలుగురు నిందితులు బ్యాంక్ స్ట్రాంగ్ రూం తాళాలు పగులగొట్టి, స్ట్రాంగ్ రూంలో వున్న మూడు లాకర్లను ఈ ముఠా తమ వెంట తెచ్చుకున్న గ్యాస్ కట్టర్లను వినియోగించి లాకర్లను కట్ చేసి అందులోవున్న సూమారు 13కోట్ల 61లక్షల రూపాయల విలువ గల బంగారు అభరణాలను వారి వెంట తెచ్చుకున్న సంచుల్లో వేసుకోని వారి వెంట తెచ్చుకున్న గ్యాస్ సిలిండర్ ఇతర స్వామగ్రిని బ్యాంక్‌లో వదిలి వేయడంతో పాటు అక్కడి నుండి వెళ్ళే ముందుగా సిసి కెమెరాల సంబంధించిన డివిఆర్‌ను ఈ ముఠా ఎత్తికెళ్లారు. ఈ భారీ చోరీపై అప్రమత్తమైన వరంగల్ కమిషనరేట్ పోలీసులు వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ నేతృత్వంలకో వర్ధన్నపేట ఏసిపి నర్సయ్య, సిసిఎస్ ఏసిపి భోజరాజు, నర్సంపేట ఏసిపి కిరణ్‌కుమార్‌ల అధ్వర్యంలో పదిపైగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితుల పట్టుకోవడ కోసం ఈ ప్రత్యేక పోలీస్ బృందాలు దేశంలో వివిధ ప్రాంతాల్లో నిఘా పెట్టి నిందితుల కదలికలపై ఎప్పటికప్పుడు సమచారాన్ని సేకరించి ముగ్గురు నిందితులను గుర్తించి వారిని అరెస్టు వారి నుండి చోరీ సొత్తున స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ భారీ చోరీని అతి స్వల్పకాలంలో చేధించడంతో పాటు చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం ప్రతిభ కనబరిచిన వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసిపిలు నర్సయ్య, భోజరాజు, కిరణ్‌కుమార్, ఆత్మకూర్, రఘునాథ్‌పల్లి, సిసిఎస్, వర్ధన్నపేట, పాలకుర్తి, నర్మెట్ట, టాస్క్‌ఫోర్స్, పోలీస్ కంట్రోల్ రూంకు చెందిన ఇన్స్‌స్పెక్టర్లు సంతోష్, శ్రీనివాసరెడ్డి, బాలాజీ వరప్రసాద్, శివకుమార్, రఘుపతి రెడ్డి, శ్రీనివాస్‌రావు, మహెందర్ రెడ్డి, అబ్బయ్య, పవన్‌కుమార్, విశ్వేశ్వర్, ఏఎఓ సల్మాన్‌పాషాతో పాటు ఎస్.ఐలు, ఇతర దర్యాప్తు పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

## కేసముద్రంలో ఐక్య క్రిస్మస్ వేడుక

*కేసముద్రం, డిసెంబర్ 6, ప్రభాతవార్త*



మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో కేసముద్రంలో ముంద ˆస్తు ఐక్య క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రవ ంలో పాల్గొన్న మహబూ బాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్, గిఫ్ట్ ఆఫ్ జీసస్ మినిస్ట్రీస్ దైవ జనురాలు ప్రీతా జడ్సన్‌లు క్రైస్తవ సోదరులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు క్రిస్మస్ కేక్ కట్ చేసి పండుగ సంబురాలు జరుపుకున్నారు. జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు పిల్లి కుమారస్వామి ఆధ్వర్యంలో అతిథులను శాలువాలతో సత్కరించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ఎస్ఐ మురళీధర్‌రాజు, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డైరెక్టర్లు వసంతరావు, అయూబ్‌ఖాన్, యాదగిరి, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, బండారి వెంకన్నలు కూడా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్లు ప్రభుజీవన్, జోసెఫ్‌సురేష్, ఇశ్రాయేలు, కాతాఫిలిప్, రూబేన్‌పాల్, కాశ్మీనాథ్, సారంగపాణి, మహేందర్ పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో కస్తూర్బా విద్యార్థిని ప్రతిభ

*కేసముద్రం, డిసెంబర్ 6, ప్రభాతవార్త*



ఇటీవల హనుమకొండలో బిఎంఆర్ కరాటే అకాడమీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే, కుంగ్‌ఫూ, స్ప్రారింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో మండలంలోని కెజిబివి విద్యార్థిని చెన్నబోయిన అక్షిత అత్యంత ప్రతిభను ప్రదర్శించి కప్పు, ప్రశంసాపత్రం సాధించింది. కాగా ఆ బాలికను జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి, జిసిడిఓ వవిజయకుమారిలు అభినందించి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోచ్ గడ్డల రాజు, కెజిబివి హెచ్ఎం అరుణ పాల్గొన్నారు.